సూర్య 18 వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 19 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 119

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.సప్తమి పూర్తి, స్వాతి ఉ.8.13, వర్జ్యం మ.2.23 నుంచి 4.09 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.36 వరకు

## రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా
# ఆక్వా రంగం

● టెక్నాలజీ వాడకంతో అద్భుత ఫలితాలు, 30 శాతం గ్రోత్ రేట్ సాధ్యమే ● ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ ● సీడ్, ఫీడ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి, యాంటీ బయాటిక్స్‌ను పూర్తిగా నియంత్రించాలి ● 10 లక్షల ఎకరాల్లో ఆక్వాసాగు లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ● కాలుష్యం లేని ఆక్వాదిశగా ఉత్పత్తి దారులు, వ్యాపారులు పనిచేయాలి ● జీఎఫ్ఎస్‌టీ నిర్వహించిన ఆక్వా టెక్ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం నారా చంద్రబాబు

*టెక్నాలజీ వాడకంతో అక్వా రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని సీఎం అన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నా యని....ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయా లన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు చేయాలని సిఎం అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని...2029-30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు.*



2 లో

## వాక్ స్వాతంత్ర్యం పేరుతో ఏదైనా మాట్లాడుతారా?

● యూట్యూబర్ రణ్‌వీర్‌కు సుప్రీం ప్రశ్న! ● అలహాబాదియాపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్లు నమోదు ● అతడికి రక్షణ కల్పిస్తూ పలు ప్రశ్నలు సంధించిన ధర్మాసనం ● మెదడులో మలినం పెద్ద ఎత్తు పేరుకుపోయిందని సుప్రీం వ్యాఖ్యలు



6 లో

## త్వరలో కొత్త సెక్యూరిటీ
# పాలసీ

● సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసుల ముందంజ ● ప్రస్తుత పరిస్థితుల్లో డేటా భద్రత కీలకం ● రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యం : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ● అప్రమత్తమైతేనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట ● సీఎం రేవంత్ రెడ్డి




3 లో

*సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంతడ్డి అన్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన షీల్డ్ 2025 సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు.*

## ఆరోపణల్ని నిరూపిస్తే రాజీనామా చేస్తా

● భాజపా ఎమ్మెల్యేలకు దీదీ సవాల్ ● బంగ్లాదేశ్ ఛాందసవాదులతో దీదీ సంబంధం ఉందని బిజేపి ఆరోపణలు

6 లో

## ముగింపు దశకు ఉక్రెయిన్ యుద్ధం

● అమెరికా-రష్యా తొలివిడత చర్చలు మొదలు..! ● మూడేళ్ల తర్వాత అమెరికా-రష్యాల నడుమ చర్చలు

## రంజాన్‌లో ఇబ్బందులు
# తలెత్తనీయద్దు



● జీహెచ్ఎంసీ, పోలీస్ , వాటర్ వర్క్స్ ,ఎలక్ట్రిసిటీ, ఆర్ అండ్ బి ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి ● శాంతి భద్రతల విషయంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి ● రంజాన్ ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు-3లో

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా
# జ్ఞానేశ్ కుమార్

*భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకంపై తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం నియమితులైన తొలి సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నిలిచారు.*



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భూ భారతి స్ఫూర్తితోనే
# విధి విధానాలు

● తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి చట్టం చేశాం ● విధివిధానాలపై కలెక్టర్లతో వర్క్‌షాప్ ● రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3 లో

*ప్రజాస్వామ్యయుతంగా అసెంబ్లీలో డ్రాఫ్ట్ బిల్లు పెట్టి ఆ తర్వాత మేధావులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకొని దేశానికి ఆదర్శంగా ఉండేలా భూ భారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని తీసుకువచ్చామని అదే స్ఫూర్తితో ఈ చట్టానికి సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.*

## వైద్య, ఆరోగ్య శాఖకు ప్రాధాన్యత



3 లో

● రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు కేటాయిస్తాం ● మంత్రి దామోదర రాజనర్సింహ

*పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.*

## అంతా ఇంతే!




మీరెప్పుడొస్తారా అని అంతా ఎదురు చూస్తున్నారు సార్

## కూరగాయల సాగుకు
# ప్రోత్సాహం



3 లో

● అడవి జంతువులు కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ ఫెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ● అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు : మంత్రి తుమ్మల

## విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

● విద్యానైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో ఎంవోయు ● కొత్త కారిక్యులమ్‌తో ఉపాధి అవకాశాలు

*ఏపీలో విద్యారంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇప్పటి వరకు అమలు చేస్తోన్న మూస పద్ధతులకు స్వస్తి చెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్ సమూల మార్పులు తెస్తున్నామన్నారు.*



7 లో

## కేంద్ర మంత్రిని కలసిన
# ముక్కా రూపానందరెడ్డి

● తిరుపతి విమానాశ్రయంలో గల్ఫ్ విమానాల రాకపోకల కోసం వినతిపత్రం అందజేత ● సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



7 లో

## వైసీపీ ఐదేళ్ల పాలనలో
# రాష్ట్రం అంధకారం

● జగన్ అసమర్థ పాలనతో రాజధాని లేకుండా పోయింది ● భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం ● ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం ● ఏడు నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



7 లో

సూర్య
సంపాదకీయం
బుధవారం
19 ఫిబ్రవరి 2025
4
editpage@suryaa.com

# అహంకారం తో విర్రవీగుతున్న అమెరికా

అమెరికా అధ్యక్ష పీఠం హుందాతనం కోల్పోయింది. ట్రంప్ చేష్టలతో అమెరికా ప్రతిష్ఠ మసక బారిపోతున్నది. అబ్రహాం లింకన్, జార్జి వాషింగ్టన్, ఫ్రాంక్లిన్ డి రూజ్ వెల్ట్, జాన్ ఎఫ్. కెనడీ,ఒబామా వంటి నేతలు పాలించిన అమెరికా నేడు ఒక అహంకారి, తెంపరి చేతిలో పడి పూర్వ వైభవాన్ని కోల్పోతున్నది. పలు దేశాలు ట్రంప్ చేష్టలకు విలవిల్లాడుతున్నాయి. వాణిజ్య సంబంధమైన విషయాల్లో కూడా ట్రంప్ కొర్రీలు పెడుతున్నాడు. యు.ఎస్ ఎగుమతులకు కెనడా,మెక్సికోలు పెద్ద పీట వేస్తున్నాయి. అమెరికాతో సుమారు 300 బిలియన్ల డాలర్ల వాణిజ్య భాగస్వామ్యం కలిగి ఉన్న ఈ రెండు దేశాల విషయంలో ట్రంప్ గిల్లి కజ్జాలు పెట్టుకుంటున్నారన్న అపప్రథ మూటగట్టుకున్నారు. అమెరికాతో భూ సరిహద్దులను పంచుకుంటున్న కెనడా మరియు మెక్సికోలతో ట్రంప్ వైఖరి సముచితంగా లేదు. " మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్"లో భాగంగా కెనడా,గ్రీన్లాండ్,పనామా,మెక్సికోలను అమెరికాలో విలీనం చేసుకో వాలన్న ఆశ ట్రంప్ లో మెదిలింది.యు.ఎస్ కు తలనొప్పిగా తయారైన మెక్సికో వలస వాదులను నిరోధించడానికి మెక్సికో గోడకు ట్రంప్ గతంలోనే శ్రీకారం చుట్టడం జరిగింది. ఇక కెనడా ఆర్థికంగా దివాళా తీయడం, కెనడాపై నూరుశాతం టారిఫ్ విధిస్తానని ప్రకటించడం, కెనడా తమ దేశం లో విలీనమైతే ఆర్థికపరమైన ఇబ్బందులు తొలగి పోతాయని ట్రంప్ చేసిన ప్రకటన కేవలం కెనడాకే కాదు ఇతర దేశాల సార్వభౌమత్వానికి కూడా సవాల్ విసిరినట్టుగానే భావించాలి. అమెరికాలో ఉంటున్న విదేశీయులను తరిమేయాలన్న ట్రంప్ ఆలోచన సరైనది కాదు. అమెరికాలో జన్మించిన విదేశీ వలస దారుల పిల్లలకు కూడా పౌరసత్వం నిరాకరిస్తూ, ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నిలిచిపోయింది. అమెరికా రాజ్యాంగం,న్యాయస్థానాలు ట్రంప్ ఆలోచనలను ఏనాటికీ అంగీకరించబోవు. అక్రమ వలస దారులను తిప్పి పంపడంలో తప్పు లేకపోవచ్చు. కాని ఈ విషయంలో అమెరికా పాటిస్తున్న పద్ధతి అనాగరికంగా ఉన్నమాట వాస్తవం. అమెరికాలో సుమారు 50 లక్షల మంది భారతీయులున్నారు.వారంతా విభిన్న రంగాల్లో కష్టించి పనిచేస్తూ,అమెరికా ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. కేవలం భారత్ కు చెందిన 18 వేల మందిని అక్రమ వలసదారులుగా గుర్తించి, వారిలో వందల సంఖ్యలో ఇప్పటి వరకు అమెరికా భారత్ కు తిప్పి పంపింది. ఈ ప్రక్రియ అత్యంత అవమానకరమైన రీతిలో సాగడం ఆక్షేపణీయం. ఈ చర్య ద్వారా అమెరికా తనకున్న శతాబ్ధాల ఘనచరిత్రను, విశ్వసనీయతను,గౌరవాన్ని మసకబార్చుకుని, ప్రపంచం దృష్టిలో నిజమైన ముద్ధాయిగా నిలబడింది. ఈ వికృత చర్యతో అమెరికా అధ్యక్ష స్నానానికున్న హుందాతనం దిగజారి పోయింది.

వలస వాదుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తానని ఎన్నికల్లో ప్రచారం చేసిన డోనాల్డ్ ట్రంప్ అధికారం లోకి వచ్చిన వెంటనే అదే పని చేస్తున్నారు. చివరికి భారత్ విషయంలో కూడా అదే వైఖరి ప్రదర్శిస్తూ, అక్రమ వలస దారుల పేరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు సంకెళ్ళు వేస్తూ, అవమానకరమైన పద్ధతిలో తరిమికొట్టడం అత్యంత దారుణం, అమానుషత్వం.సరైన ధృవీకరణ పత్రాలు లేకుండా సుమారు 18 వేల మంది భారతీయులు తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్నారని అమెరికా గుర్తించింది. అలాంటి వారిని భారత్ కు పంపించే ప్రక్రియను ఇప్పటికే మొదలు పెట్టింది.మొదటి విడతలో 104 మందిని, రెండవ విడతలో 116 మందిని,వజూడవ విడతలో 119 మందిని అమెరికా సైనిక విమానంలో భారత్ కు పంపించడం జరిగింది.ఇప్పటి వరకు అమెరికా యుద్ధ విమానంలో భారత్ కు పంపించిన వారిలో పంజాబ్,గుజరాత్,హర్యానా,ఉత్తర ప్రదేశ్,ఉత్తరాఖండ్,హిమాచల ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారున్నారు. అక్రమ వలస దారులతో కూడిన అమెరికా యుద్ధ విమానం అమృత్ సర్ లో దిగడం పంజాబ్ రాజకీయాల్లో దుమారం రేపింది. పంజాబ్ రాష్ట్రాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి కేంద్రం అమృత్ సర్ లో విమానం ల్యాండింగ్ కు అనుమతిచ్చిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపిస్తున్నారు. కాళ్ళు,చేతులు బంధించి ఇలా సైనిక విమానంలో పంపించడం అమెరికా అహంకారానికి, ఆధిపత్యానికి నిదర్శనం. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి,అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు మౌనాన్ని పాటించడం క్షంతవ్యం కాదు. బలవంతుడితో కయ్యం పెట్టుకోలేక, నెయ్యానికే ప్రాధాన్యతనిస్తూ భారతదేశం అగ్రరాజ్యాధీశుడితో వాణిజ్య,రక్షణ సంబంధాలను కొనసాగిస్తున్నది. బ్రిక్స్ దేశాల్లో భాగమైన భారత్ తో స్నేహం కొనసాగిస్తునే భారతీయ ఉత్పత్తులపై టారిఫ్ పెంచుతానని ట్రంప్ నిర్థంద్వంగా ప్రకటించారు.డాలర్ కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తెస్తే, ఆయా దేశాలపై అమెరికా నూరు శాతం సుంకాలు విధిస్తుందని చెప్పడం ప్రపంచాన్ని అమెరికా డాలర్ మాత్రమే శాసించాలనే ట్రంప్ నియంతృత్వాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది .గతంలో బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీ రూపొందించుకోవాలని పుతిన్ పిలుపిచ్చారు. అయితే ఇప్పుడా ప్రతిపాదన ఆవిరైపోయినట్లుగానే భావించాలి. మోడీ అమెరికా పర్యటన కేవలం కొన్ని ఒప్పందాల వరకు మాత్రమే పరిమితం కావడం జరిగిం ది.మోడీ అమెరికా పర్యటనలో భారత్ కు అత్యంత అధునాతన యుద్ధ విమానాలను సరఫరా చేయడానికి అంగీకారం కుదిరింది, గంటకు 2000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి, ఇతర దేశాల రక్షణ వ్యవస్థల కన్నుగప్పి శత్రు స్థావరాలను, శత్రుదేశాల యుద్ధ విమానాలను సునాయాసంగా ఢీకొట్టగల సామర్థ్యం గల ఫైటర్ జెట్ లను భారత్ కు విక్రయించడానికి అమెరికా అంగీకారం తెలిపింది. రన్ వే తో సంబంధం లేకుండా భూమిపై దిగగల సామర్థ్యం %ఖీ%-35 యుద్ధ విమానాలకుంది. మోడీ పర్యటన సందర్భంగా ఎలాన్ మస్క్ తో భేటీ కావడం జరిగింది.ఎలాన్ మస్క్ తో భేటీ సందర్భంగా కృత్రిమ మేధస్సు కు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని,అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్ కు అందించడానికి సంబంధించి అంగీకారం కుదిరినట్టు తెలుస్తున్నది.మోడీ పర్యటనలో సైబర్ భద్రత,కృత్రిమ మేథ, రక్షణ సంబంధిత అంశాలకు మాత్రమే ప్రాధాన్యత లభించింది.ట్రంప్ అమెరికాకు 47వ అధ్యక్షుడిగా పదవీ స్వీకార ప్రమాణం చేసిన కొద్ది రోజులకే మోడీ అమెరికాలో పర్యటించడాన్ని అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ఎంతో ఆనందించారు. మోడీ పర్యటన వలన వీసాల విషయం లోను, వలస దారుల విషయంలోను ట్రంప్ వైఖరి మారుతుందని ఆశించిన వారికి నిరాశ మాత్రమే మిగిలింది. మోడీ అమెరికా పర్యటన పట్ల భారత దేశంలోని పాలక,ప్రతిపక్షాలు విభిన్నమైన స్పందన వ్యక్తం చేసాయి. అమెరికా- భారత్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఈ పర్యటన ఒక మైలురాయిగా భాజపా ప్రశంసించగా, అక్రమ వలస దారుల పేరుతో భారతీయులను బంధించి, యుద్ధ ఖైదీల మాదిరిగా సంకెళ్ళు వేసి,సైనిక విమానంలో పంపడాన్ని కాంగ్రెస్ విమర్శించింది.భారత దేశం అమెరికా కు చేస్తున్న ఎగుమతులపై అధిక సుంకం విధిస్తానని ట్రంప్ ఖరాఖండిగా చెప్పడమే కాకుండా , అమెరికా దిగుమతులపై టారిఫ్ తగ్గించాలని కోరడం మన కంటిని మన వేలితో పొడిచిన చందంగా ఉంది.భారత్ తమ దేశం ఉత్పత్తులపై అధిక శాతం పన్నులు విధించాడాన్ని తాను గతంలోను విబేధించానని, భారత్ కు తగినట్టుగానే తాను కూడా సమానమైన టారిఫ్ విధిస్తానని ట్రంప్ చెప్పడం వాణిజ్య సంబంధమైన

# తెలంగాణ టూరిజం ప్రైవేట్ పరం కానుందా?

**తేజస్వి**
**హైదరాబాద్**

- బిఓటి ప్రాతిపాదిక న అభివృద్ధి చేయాలని నిర్ణయం
- ప్రకృతి రమణీయతను ఆస్వాదించే ప్రాంతాల అభివృద్ధి
- ప్రాజెక్టు స్థాయిని అనుసరించి లీజు కాల వ్యవధి అవకాశం
- నిర్దిష్ట కాలం తర్వాత ఆ మొత్తం ప్రాజెక్టులు తిరిగి ప్రభుత్వ ఆధినం
- పర్యాటకులకు మెరుగైన సేవలు అందించడమే సర్కారు లక్ష్యం

ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా టూరిజంను ప్రైవేట్ పరంగా చేసే దిశగా అడుగులు వేస్తుంది. దీనిలో భాగంగా ఇప్పుడున్న పర్యాటక ప్రదేశాలతో పాటు కొత్త వాటిని కూడా గుర్తించి వాటిని బిఓటి ప్రాతిపాదిక ఆధారంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రభుత్వం "తెలంగాణ టూరిజం-2025' ను ఖరారు చేసింది. 2025 నుండి 2030 వరకూ ఐదేండ్ల పాటు అమల్లో ఉండేలా రాష్ట్ర పర్యాటక శాఖ దీన్ని రూపొందించింది. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలో అసలు ఈ బిఓటి అంటే ఏంటి? దీని వల్ల ఉన్న లాభ,నష్టాలు ఏంటో వివరంగా చూద్దాం.

బిఓటి అంటే బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్ఫర్ మోడల్. అంటే నిర్మాణం, నిర్వా హణ, బదిలీ అని అర్థం. ఈ మూడు అంశాల ఆధారంగా ప్రభు త్వం ప్రాజెక్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తారు. ప్రాజెక్టు స్థాయిని అనుసరించి వాటిని 15 సంవత్సరాలు,33 సంవత్సరాలు, 66 సంవత్సరాలు లీజు ఇస్తారు. ప్రాజెక్ట్ వివరాలు,లీజు కాలపరిమితి, పెట్టుబడి మొత్తం అన్నిటిని పరిగణనలోకి తీసుకుని ఈ టెండర్ విధానం ద్వారా ఆ ప్రాజెక్టును అప్పగిస్తారు. ఒకవేళ ఏ సంస్థ ముం దుకు రాకపోతే కంపెని స్థాయిని బట్టి నామినేషన్ బట్టి అప్పగిస్తారు.

దీనిలో ముఖ్యంగా ప్రైవేట్ సంస్థలు ఒక ప్రాజెక్టును నిర్మించి, నిర్వహించి ,ఒక నిర్దిష్ట కాలం తర్వాత ప్రభుత్వానికి బదిలీ చేస్తాయి. ఈ ప్రక్రియ ద్వారా ఆ ప్రాజెక్టును దక్కించుకున్న సంస్థకే ఆ ప్రాంతంపై సర్వాధికారాలు ఉంటాయి. దాని నిర్వహణ అంతా ఆ సంస్థే చూస్తుంది. దాని లాభాలు కూడా ఆ సంస్థ ఖాతాలోకే వస్తాయి.

ఒక కోణంలో ఆలోచిస్తే ప్రైవేట్ పెట్టుబడిదారులు ఈ టూరిజంను నిర్వహించడం ద్వారా పర్యాటకులకు మెరుగైన సేవలు అందిం చవచ్చు. ఇది పర్యాటకుల సంఖ్యను పెంచి, స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరు గుపరిచే అవకాశం ఉంటుంది. అలాగే ప్రైవేట్ రంగ పెట్టుబడు లను అనుసరించి నైపుణ్యాలు,సాంకేతిక పరిజ్ఞానం విషయంలో రాజీ పడకుండా నాణ్యమైన ప్రాజెక్టు రూపొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ప్రభుత్వానికి ప్రారంభ పెట్టుబడి భారం లేకుండా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి దోహదపడుతుంది.ప్రభుత్వం ఈ నిధులను ఇతర రంగాల అభివృద్ధికి వినియోగిం చుకోవచ్చు. ప్రైవేట్ కంపెనీలు ఆధునాతన సాంకేతికతతో వేగంగా వీటిని పూర్తి చేయగలవు.దీని వల్ల రోడ్లు, రవాణా వ్యవస్థ కూడా ఆ ప్రాజెక్టు సమీప ప్రాంతాల్లో బాగు పడతాయి. ఇది జాతీయ,అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడానికి ఉపయోగపడుతుంది కూడా. ఈ బిఓటి ప్రాతిపాదికన ప్రాజెక్టులు నిర్మించినప్పుడు ప్రభుత్వానికి కూడా రెవెన్యు షేరింగ్ ఉంటుంది. ప్రతి సంవత్సరం తదితర ప్రైవేట్ సంస్థల నుండి లైసెన్స్ ఫీజు,




రెవిన్యూ వాటా రూపంలో ఆదాయం వస్తుంది. ఒక నిర్దిష్ట కాలం తర్వాత ఆ మొత్తం ప్రాజెక్టు తిరిగి ప్రభుత్వ అధినంలోకే వస్తుంది. దీని ద్వారా రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.

ఈ బిఓటి వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగు తాయి. గైడ్ లు, డ్రైవర్ లు, హెూటల్ మేనేజ్మెంట్ , సురక్షా సిబ్బంది, ఇతర రంగాలలో కూడా ఉపాధి పెరుగుతుంది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూడా మెరుగుపడుతుంది.ప్రైవేట్ సంస్థలు అత్యాధునిక రీతిలో వీటిని అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు ప్రీమియం సేవలు అందుబాటులోకి వస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా పర్యాటక మౌలిక సదుపాయాలు సిద్ధమవుతాయి.

దీని వల్ల తెలంగాణకు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతర్జాతీయ పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. హెూటళ్ళలో బస, రిసార్ట్ లు, థీం పార్కులు, ఎంటర్ టైన్ మెంట్ ప్రాంతాలు ఏర్పడటం వల్ల రాష్ట్ర ఆదాయ వృద్ధికి కూడా ఇది దోహదపడుతుంది. ఇంకో కోణం నుండి చూస్తె దీని వల్ల నష్టాలు కూడా ఉన్నాయి. ప్రైవేట్ సంస్థల నియంత్రణ ఉండటం వల్ల ఆ సంస్థలు కేవలం ఎక్కువ లాభాల కోసం, వ్యాపార ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో ఉంచుకుని పని చేసే అవకాశం ఎక్కువ ఉంటుంది. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ నియంత్రణలో లేకపోవడం వల్ల నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.ఈ మోడల్ కింద అభివృద్ధి చేసే హెూటళ్ళు, రిసార్ట్ లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ప్రైవేట్ సంస్థల అధీనంలో ఉండటం వల్ల ఈ ప్రాజెక్టుల ద్వారా అధిక లాభాలు పొందాలని ప్రైవేట్ సంస్థలు అధిక ధరలు విధించవచ్చు. ఈ భారీ ఖర్చుల వల్ల సామాన్య ప్రజలు, మధ్యతరగతి పర్యాటకులు ఈ సదుపాయాలను ఉపయోగించలేక పోవచ్చు. ప్రవేశ రుసుము మొదలుకుని పార్కింగ్ ఫీజు ఇతరత్రా కూడా పెరిగే అవకాశం ఉంది. పర్యాటక ప్రదేశాలలో సాధారణంగా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యే అవకాశం ఉంటుంది. కానీ ఈ మోడల్లో ప్రైవేట్ సంస్థలు పెద్ద సంస్థలకు, కార్పోరేట్ వర్గాలకు మాత్రమే అనుకూలంగా పని చేసే అవకాశాలు ఎక్కువ శాతం ఉంటాయి. స్థానికంగా ఉన్న చిన్న వ్యాపారాలు, హెూటళ్ళు ఈ పోటిలో నిలబడలేక మూసివేసే పరిస్థితి కూడా రావొచ్చు. పెద్ద కంపెనీలు తమ సిబ్బందిని ఇతర ప్రాంతాల నుండి తీసుకురావడం వల్ల స్థానికులకు అవకాశాలు దక్కే అవకాశాలు కూడా సన్నగిల్లిపోవచ్చు. సాంప్రదాయ కళలు, సాంస్కృతిక ప్రదర్శనలువంటి ప్రైవేట్ సంస్థల అభిరుచికి అనుగుణంగా మారిపోవచ్చు.

ఈ మోడల్ ద్వారా ప్రైవేట్ సంస్థలు భారీ స్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేసే క్రమంలో అవి ప్రకృతి,పర్యావరణాన్ని దెబ్బ తీసే అవకాశం కూడా ఉంది. కొత్త ప్రాజెక్టుల కోసం పెద్ద ఎత్తున చెట్లు నరికివేయడం వల్ల ప్రకృతి నాశనం అవుతుంది. పర్యాటక ప్రాంతాల్లో పెరిగిన కట్టడాలు, రిసార్ట్ ల వల్ల నీటి వనరులు, అడవి ప్రదేశాలు కూడా తమ సమతుల్యతను కోల్పోవచ్చు. ఈ క్రమంలో పెరిగే ప్లాస్టిక్ వినియోగం,వ్యర్థాల నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల కూడా పర్యావరణ కాలుష్యం పెరిగే అవకాశం ఉంది.

ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాంతాలు, వారసత్వ కట్టడాలు, సహజ జల వనరులు, అడవులు, కొం డలు, కోనలు, కోటలు, ప్రకృతి రమణీయతను ఆస్వాదించే ప్రాం తాలను బీవోటీ ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు ఇందులో ప్రణాళికలు సిద్ధం చేసింది. పర్యాటక ప్రాజెక్టులను ప్రారంభించే వారికి వివిధ రాయితీలను ఈ పాలసీలో ప్రతిపాదించింది.

అనంతగిరి, కోటపల్లి, పరిగి, దామగుండం, సోమశిల కష్ణానది బ్యాక్వాటర్, అలంపూర్, కొల్లాపూర్, బీచుపల్లి, అమ్రాబాద్ టైగర్ రిజర్వు, రామప్ప, లక్నవరం, మేడారం, బొగత జలపాతం, కాళేశ్వరం: నాగార్జునసాగర్, భద్రాచలం, కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం, చార్మినార్, మక్కామసీదు, చౌమొహల్లా ప్యాలెస్, సాలార్జంగ్ మ్యూజియం, గోల్కొండ స్మారక చిహ్నాలు, శ్రీరామసాగర్, జన్నారం, కుంటాలజలపాతం, రామగిరి ఖిల్లా ప్రాంతాలను మొదటి దశలో బీవోటీ ప్రాతిపదికన అప్పగించనున్నట్టు సమాచారం.

ఈ క్రమంలో పూర్తిగా తెలంగాణ పర్యాటక శాఖ ప్రైవేట్ పరమవుతుందో లేక ప్రభుత్వం ఆశిస్తున్నట్టు పర్యాటక రంగం ఇంకా అభివృద్ధి చెంది , ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ప్రైవేట్ ను ప్రభుత్వం కొంత మేరకు అయినా నియంత్రించగలుగుతుందేమో కూడా వేచి చూడాల్సిందే.

# ఎవరిని పంపిస్తారు, ఎవరిని వదిలేస్తారు...?



**వి.వి. వెంకటేశ్వర రావు**
**63008 66637**

- అమెరికాలో అక్రమ వలసదారులను ఎలా పట్టుకుంటారు...?
- నిజంగా ఎవరిని బహిష్కరిస్తున్నారు...?
- అగ్రరాజ్య నిబంధనలను ఉల్లంఘించిన వలసదారులు
- నేర చరిత్ర ఉన్న వారిని మూడు ఉప వర్గాలుగా నమోదు
- 2023లోనూ దాదాపు 1.69 లక్షల మంది అరెస్టు

అమెరికాలో 'చట్టవిరుద్ధంగా' నివసిస్తున్న వందలాది మంది భారతీయులను ఆ దేశం ఇటీవలే వెనక్కు పంపించింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్లకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. డోనల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి 'అక్రమ వలసదారుల' ఏరివేతపై అమెరికా వ్యాప్తంగా చర్యలు ప్రారంభించింది. ఇటీవల అహ్మదాబాద్ విమానాశ్రయంలో కనిపించిన దృశ్యాలు కూడా దీని ఫలితమే. ఇంతకీ అమెరికా నుంచి ఎవరెవరిని బహిష్కరిస్తున్నారు..? వారు మళ్లీ అక్కడికి వెళ్లొచ్చా..? ఏమైనా నిషేధం ఉంటుందా..?

అమెరికా నుంచి ఎవరిని బహిష్కరిస్తున్నారనే దానిపై మైగ్రేషన్ పాలసీ రిపోర్టు కొన్ని వివరాలు వెల్లడించింది. అమెరికాలోని అనధికార వలసదారులను మాత్రమే బహిష్కరిస్తారని చాలామంది భావిస్తున్నారు. అయితే, దేశంలో చట్టబద్ధంగా నివసిస్తూ సిటిజన్షిప్ పొందని వలసదారులు కూడా కొన్ని పరిస్థితులలో బహిష్కరణకు గురికావొచ్చు. అనధికారిక వలసదారులు, అక్రమంగా అమెరికా సరిహద్దులోకి ప్రవేశించినవారు, వీసాల గడువు దాటినా దేశంలోనే ఉంటున్న వ్యక్తులను కూడా వారివారి దేశాలకు తిప్పి పంపవచ్చు. తాత్కాలిక వీసాలపై అమెరికాలోకి ప్రవేశించి నిబంధనలను ఉల్లంఘించిన వలసదారులను కూడా బహిష్కరించవచ్చు. ఉద్యోగం సంపాదించినా ఆ వీసాలో జాబ్ పర్మిట్ లేకపోవడం వల్ల కూడా

నిరూపణ కావాలి. ఈ నేరాలలో, తాగి వాహనం నడపడం, అనుమతి లేకుండా ఆయుధాలతో దొరికిపోవడం, డ్రగ్స్తో తిరగడం, దొంగతనం, హింసాత్మక నేరాలులాంటివి ఉన్నాయి.

'అనైతిక చర్యలతో కూడిన నేరా'నికి పాల్పడిన వ్యక్తిని బహిష్కరించడానికి రెండు మార్గాలు. ఒకటి అమెరికాలో నివసించిన మొదటి ఐదు సంవత్సరాలలో అనైతికంగా భావించే నేరానికి పాల్పడటం. రెండోది, వేరు వేరు కేసుల్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ అనైతిక పరమైన నేరాలకు పాల్పడటం. రెండోదానికి కాలపరిమితి అంటూ ఏమీ లేదు. అయితే, 'అనైతిక చర్యలతో కూడిన నేరం' అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ విషయంపై అమెరికా కోర్టులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. వీటిలో 'మోసం, వ్యక్తులు లేదా ఆస్తికి హాని కలిగించే ఉద్దేశం, మరణం లేదా దోపిడీకి కారణమయ్యే ఉద్దేశంతో గాయపరచడం, భార్యాభర్తల మధ్య హింస' మొదలైన నేరాలు ఉన్నాయి.

**ఎవరిని అరెస్ట్ చేయాలనేది ఎలా నిర్ణయిస్తారు...?**

అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ)కు చెందిన ఎన్ఫోర్స్మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ (ఈఆర్వో) అధికారులు ఆ దేశంలో వలస చట్టాలను అమలు చేసే పనిలో ఉంటారు. ఈ అధికారులు నేషనల్ సెక్యూరిటీ వ్యవహారాలు చూస్తుంటారు. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. బహిష్కరణకు అర్హత ఉన్న వ్యక్తుల గుర్తింపు, అరెస్టు, నిర్బంధం, వారిని వారి వారి దేశాలకు పంపించే ప్రక్రియ తదితరాలు ఇందులో ఉంటాయి. బహిష్కరణకు అర్హులైన వ్యక్తులను గుర్తించడానికి లక్ష్య (టార్గెటెడ్), గూఢచార ఆధారిత కార్యకలాపాలను ఈఆర్వో నిర్వహిస్తుంది. క్రిమినల్ అరెస్ట్ వారెంట్లను అమలు చేయడం, బహిష్కరణకు అర్హత ఉన్న వ్యక్తుల అరెస్టులతో పాటు, ఇమిగ్రేషన్-సంబంధిత క్రిమినల్ చర్యల కోసం ప్రాసిక్యూషన్ను ప్రారంభించే అధికారం ఈఆర్వోకు ఉంది. ఈఆర్వో విభాగం అదుపులోకి నమోదు చేస్తారు.

ఒకటి అమెరికాలో నేరానికి పాల్పడిన వారు. రెండోది అమెరికాలో క్రిమినల్ కేసు పెండింగ్లో ఉన్న వ్యక్తులు. మూడోది అమెరికా చట్టాలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు లేకున్నా ఇమిగ్రేషన్ చట్టాలను ఉల్లంఘించిన వారు. అధికారిక గణాంకాల ప్రకారం...అమెరికాలో ఈఆర్వో అధికారులు 2023లో దాదాపు 1.69 లక్షల మందిని అరెస్టు చేశారు.

**బహిష్కరణకు గురైన వ్యక్తి పరిస్థితేంటి...?**

ఎవరైనా అమెరికా నుంచి బహిష్కరణకు గురైతే, వారిపై చాలా ఏళ్ల పాటు ఆ దేశానికి తిరిగి రాకుండా నిషేధం ఉంటుంది. అయితే, బహిష్కరణకు గల కారణం ఆధారంగా ఇందులో మార్పులుంటాయి. 'ఎక్స్పెడిటెడ్ డిపోర్టేషన్' ప్రక్రియ ద్వారా ఒక వ్యక్తిని బహిష్కరించినట్లయితే, తదుపరి ఐదేళ్లపాటు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం ఉంటుంది. 'ఎక్స్పెడిటెడ్ డిపోర్టేషన్' అనేది తక్కువ స్థాయి ఇమిగ్రేషన్ అధికారులు పౌరులు కాని వ్యక్తులను విచారణ లేకుండానే బహిష్కరించడం. పౌరుడు కాని ఒక వ్యక్తిని బహిష్కరించాలని ఇమిగ్రేషన్ జడ్జి ఆదేశిస్తే, ఆ వ్యక్తి పదేళ్లపాటు అమెరికాలోకి రాకుండా నిషేధం ఉంటుంది. ఏ వ్యక్తి మీదనైతే రెండుసార్లు బహిష్కరణ ఉత్తర్వు జారీ అవుతుందో వారు 20 సంవత్సరాల వరకు అమెరికాకు తిరిగి వెళ్లలేరు. నిర్దిష్ట నేరాలకు పాల్పడిన వ్యక్తి, ఇమిగ్రేషన్ చట్టాలను పదేపదే ఉల్లంఘించే వ్యక్తిపై జీవితకాల నిషేధం ఉంటుంది. అనేక సందర్భాల్లో 'బహిష్కరణ ఆర్డర్' నిజంగా బహిష్కరణ ప్రక్రియకు దారితీయదు. ఎందుకంటే సంబంధిత అథారిటీ బహిష్కరణ ఆర్డర్ జారీ చేసినా, చట్టపరంగా ప్రక్రియ పూర్తవ్వాలి. బహిష్కరణ ఆర్డర్ ఉన్నా, సదరు వ్యక్తి జాడ లేకపోవచ్చు. జాబితాలో ఉండి, వారి సొంత దేశం తిరిగి వారిని తీసుకోవడానికి సిద్ధంగా లేకపోవచ్చు. ఇలాంటి కారణాలతో కూడా బహిష్కరణ ప్రక్రియ పూర్తి కాకడానికి ఆస్కారం లేదు.

# సామాజిక న్యాయ అవరోధాలను దాటితేనే శాంతియుత సమాజం !



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

డిజిటల్ ప్రపంచంలో ఆర్థిక పరిపుష్టి, సామాజిక న్యాయాలతోనే సుస్థిర సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. ఇవి సాకారం కావడానికి పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వం, నిరుద్యోగ సమస్యను అధిగమించడం, సామాజిక భద్రత, ఆర్థిక అసమానతల తొలగింపు, జనాభా నియంత్రణ, నిరక్షరాస్యత నిర్మూలన లాంటి ప్రధాన అంశాలు దోహదపడతాయని నమ్మిన ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థలు 2009 నుంచి ప్రతి ఏడాది 20 ఫిబ్రవరిన "ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ సోషల్ జస్టిస్)" పాటించడం ఆనవాయితీగా వస్తోంది. సామాజిక న్యాయం సిద్ధించడానికి అందరికీ పని కల్పించడం, సామాజిక రక్షణ, రాజ్యాంగ హక్కుల కల్పన, సమసమాజ స్థాపనలకు చర్యలు తీసుకోవాలని సభ్య దేశాలకు ఐరాస-ఐఎల్ఓ సూచిస్తున్నది. విద్యార్థి దశ నుంచే పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ ప్రాధాన్యం, గ్లోబల్ పౌరసత్వం లాంటి సున్నిత అంశాల పట్ల విద్యాలయాల్లోనే అవగాహనలు కల్పించాలని ఐరాస సిఫార్సు చేస్తోంది.

**ప్రపంచ సామాజిక న్యాయ దినం-2025 ఇతివృత్తం:** ప్రపంచ సామాజిక న్యాయ దినం-2025 ఇతివృత్తంగా "సమ్మిళిత సాధికారత : సామాజిక న్యాయ అంతరాలను పూడ్చడం (ఎంపవరింగ్ ఇన్క్లూజన్ : బ్రిడ్జింగ్ గ్యాప్ ఫర్ సోషల్ జస్టిస్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అందరూ ఆర్థికంగా బలోపేతం అయినపుడు సహజంగానే సామాజిక న్యాయం వైపు అడుగులు పడతాయి. ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్లు, అందులో 40 కోట్ల యువత(15 - 29 ఏండ్ల వయస్సు) కడు పేదరికంలో మగ్గుతున్నారని, వీరిలో సగానికి పైగా పేదలకు పని కల్పన జరగడం లేదని తేలింది. దాదాపు 26 కోట్ల అంతర్జాతీయ వలసదారులు, అందులో 44 శాతం వరకు మహిళలు ఉన్నారని ఐఎల్ఓ అంచనా వేసింది. అర్హతకు తగిన పని, పనికి తగిన వేతనం లభించని సమాజంలో సామాజిక అన్యాయాలు, హింసాత్మక ఘటనలు రాజ్యమేలుతాయని మనకు తెలుసు.

**సామాజిక న్యాయ అవరోధాలు:**

మానవ హక్కుల ఉల్లంఘనలు, కృత్రిమ సామాజిక అవరోధాలు, కులమత విద్వేషాలు, లింగ/ఆర్థిక అసమానతలు, వలస కూలీల దీన పరిస్థితులు, దివ్యాంగుల సమస్యలు లాంటి సమస్యలకు సరైన సమాధానాలు సూచించగల సమాజంలో సామాజిక న్యాయం వర్థిల్లు తుంది. కులం, మతం, వర్గం, వర్ణం, జాతి, పేదరికం, నిరుద్యోగం, ప్రాంతం, లింగం, సంస్కృతి సంప్రదాయాలు లాంటివి అవరోధంగా ఉన్నంతకాలం సామాజిక న్యాయం ఎండమావి అవుతుందని, వీటితో అశాంతి, అసహనాలు రెచ్చిపోయి హింస ప్రత్యక్షం అవుతుందని తెలుసుకోవాలి. ప్రపంచ మానవాళి మధ్య సామాజిక న్యాయం, సంఘీభావం, సమానత్వం, సామరస్యం నెలకొన్నపుడు మాత్రమే విశ్వ శాంతి కపోతం స్వేచ్ఛగా విహరించ గలుగుతుందని తెలుసుకోవాలి. "అందరికీ సమ-సమాజం, సమగాభివృద్ధిలో మనందరం" అనే భావనలతో ప్రభుత్వాలు పథకాల పావులు కదుపుతూ, ఉద్యోగ ఉపాధులు పెరిగి సామాజిక న్యాయం అనే ప్రతిఫలం సిద్ధించడం జరుగుతుంది. అజ్ఞానం, పేదరికం, అన్యాయం కోరలు చాచినపుడు సామాజిక శాంతి కొరవడుతుంది. అన్యాయాన్ని సహించిన సమాజం భారీ మూల్యమే చెల్లించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఆర్థిక అసమానతలు తొలగినపుడు సామాజిక న్యాయ దేవత ప్రతిష్ట జరుగుతుందని గమనించి అందరం సామాజిక న్యాయాన్ని బలపరుచుదాం, ప్రపంచ శాంతి స్థాపన చేద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ 1:1 నిష్పత్తిలో బోనస్ ఈక్విటీ షేరు

నాసిక్ కు చెందిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్, బీఎస్ ఈ - 541161 ఫిబ్రవరి 15న జరిగిన థీమ్ మీటింగ్ లో నిర్మాణ, స్థిరాస్తి అభివృద్ధి వ్యాపారంలో పాల్గొన్న డైరెక్టర్ల బోర్డు 1:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యూకు (రూ.1 చొప్పున పూర్తిగా చెల్లించే ప్రతి ఈక్విటీ షేరుకు ఒక బోనస్ ఈక్విటీ షేరు) కంపెనీ వాటాదారుల ఆమోదానికి లోబడి ఆమోదం తెలిపింది. సమీప భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలు, రుణ తగ్గింపులను వేగవంతం చేసే ప్రణాళికలతో వ్యాపార కార్యకలాపాలను పునరుద్ధరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ పేరును ధరన్ ఇన్ ఫ్రా-ఈపీసీ లిమిటెడ్ గా లేదా ఆర్ వోసీ ఆమోదించిన మరో పేరుగా మార్చాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. యూకేకు చెందిన కేబీసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్పర్సన్గా నరేశ్ కర్దా నియామకానికి కంపెనీ ఆమోదం తెలిపింది. రూ.260 కోట్లకు పైగా కంపెనీ ఆర్డర్ బుక్. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.300 కోట్లు. బోనస్ ఈక్విటీ షేర్లను 2024 మార్చి 31 నాటికి ఫ్రీ రిజర్వ్, సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్ మరియు క్యాపిటల్ రిడంప్షన్ రిజర్వ్తో సహా కంపెనీ అనుమతించబడిన నిల్వల నుండి జారీ చేస్తారు. బోనస్ ఇష్యూ కోసం మొత్తం రూ.261.43 కోట్లు ఉపయోగించబడతాయి, బోర్డు ఆమోదం పొందిన 60 రోజుల్లో షేర్లు జమ చేయబడతాయి. ప్రస్తుతం కంపెనీ షేర్ క్యాపిటల్ రూ.261.43 కోట్లు కాగా, బోనస్ ఇష్యూ తర్వాత రూ.522.87 కోట్లకు పెరుగుతుంది.

KARDA CONSTRUCTIONS
BUILDERS & DEVELOPERS

## 1.57 లక్షలకు పైగా ప్రీ-ఓన్డ్ కార్లను విక్రయించిన హ్యుందాయ్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ ప్రీ-ఓన్డ్ కార్ ప్రోగ్రామ్ - హ్యుందాయ్ ప్రామిస్ ద్వారా, CY 2024లో దాని అత్యధిక వార్షిక అమ్మకాలను సాధించింది, ఇయర్ ఆన్ ఇయర్ 5.8% వృద్ధితో 1,57,503 ప్రీ-ఓన్డ్ కార్లను ఇది విక్రయించింది. కస్టమర్ల విశ్వాసం మరియు విలువను బలోపేతం చేస్తూ, హ్యుందాయ్ ప్రామిస్ 35,553 సర్టిఫైడ్ ప్రీ-ఓన్డ్ కార్ల అమ్మకాలను నమోదు చేసింది, ఇది దాని మొత్తం వాల్యూమ్ కు 23% తోడ్పడింది, ఇది 8% ఇయర్ ఆన్ ఇయర్ వృద్ధిని నమోదు చేసింది.

హ్యుందాయ్ ప్రామిస్ అమ్మకాలపై హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్త రుణ్ గార్గ్ మాట్లాడుతూ, "భారతదేశంలోని ప్రీ-ఓన్డ్ కార్ మార్కెట్ పారదర్శకత, నమ్మకం మరియు విశ్వసనీయత వంటి ప్రమాణాలతో మెరుగుదలకు తగినంత అవకాశాన్ని కలిగి ఉంది - OEM-యాజమాన్యంలోని నెట్వర్క్ గా హ్యుందాయ్ ప్రామిస్, కొత్త యుగ సాంకేతికత మరియు బ్రాండ్ హ్యుందాయ్ యొక్క నమ్మకాన్ని ఉపయోగించడం ద్వారా నేరుగా ఈ సవాళ్లు పరిష్కరిస్తోంది. ప్రారంభం నుండి 1 మిలియన్ కంటే ఎక్కువ ప్రీ-ఓన్డ్ కార్ల అమ్మకాలతో, హ్యుందాయ్ ప్రామిస్ ఉపయోగించిన కార్లను కొనుగోలు చేయడం మరియు విక్రయించడం యొక్క అనుభవాన్ని పునర్నిర్వచించింది, ఇది మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మరియు ఇబ్బంది లేకుండా చేసింది. హ్యుందాయ్ క్రెటా సర్టిఫైడ్ ప్రీ-ఓన్డ్ విభాగంలో 13% వాటాతో అత్యంత డిమాండ్ ఉన్న SUVగా నిలిచింది , ఇది కొత్త కార్ల విభాగంలో దాని సాటిలేని ప్రజాదరణను ప్రతిబింబిస్తుంది. వెన్యూ మరియు క్రెటా వంటి ఎస్ యు వి మోడల్ లు మూడవ సంవత్సరం తర్వాత కూడా దాని అసలు ధరలో 70% కంటే ఎక్కువ పొందుతున్నాయి" అని అన్నారు.

## యులిప్స్ ఆఫర్ను విస్తరించిన పిఎన్బి మెట్లైఫ్

pnb MetLife

ముంబై : పిఎన్బి మెట్లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తన కొత్త ఇండెక్స్ ఆధారిత ఫండ్, పిఎన్బి మెట్లైఫ్ నిఫ్టీ 500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్ (ఫండ్) ను ప్రారంభించింది.నిఫ్టీ 500 ఇండెక్స్ లోని టాప్ 50 హై-మొమెంటం స్టాక్స్ పనితీరును ట్రాక్ చేయడం ద్వారా పాలసీదారులకు మార్కెట్ వేగాన్ని ఉపయోగించుకోవడంలో సహాయపడటానికి ఈ ఫండ్ రూపొందించబడింది, వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు మరియు జీవిత రక్షణను సాధించడానికి వారికి ఒక మార్గాన్ని అందిస్తుంది.

6 మరియు 12 నెలల కాలంలో బలమైన ధర పనితీరును ప్రదర్శించిన కంపెనీల నుండి మార్కెట్-లింక్డ్ రాబడిని పొందటానికి పాలసీదారులకు ఈ ఫండ్ అవకాశాన్ని అందిస్తుంది. ఇది లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ మరియు స్మాల్-క్యాప్ విభాగాలలో ఎక్స్పోజర్ను అందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ పోకడలను ప్రతిబింబించేలా మొమెంటం ఆధారిత ప్రమాణాలు మరియు పాక్షిక-వార్షిక పునరుద్ధరణల ఆధారంగా స్టాక్లను ఎంపిక చేస్తారు. పిఎన్బి మెట్లైఫ్ సంజయ్ కుమార్, చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్, ఇలా అన్నారు, "పిఎన్బి మెట్ లైఫ్ నిఫ్టీ 500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్ మార్కెట్ ట్రెండులకు నిర్మాణాత్మక విధానాన్ని కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించబడింది. స్థిరమైన వేగంతో స్టాక్లపై దృష్టి పెట్టడం ద్వారా, ఈ ఫండ్ క్రమశిక్షణ మరియు పారదర్శక పెట్టుబడి వ్యూహం ద్వారా దీర్ఘకాలిక సంపద సృష్టికి వీలు కల్పిస్తుంది ".అన్నారు.

## కెఎల్ యూనివర్సిటీ స్కాలర్కు న్యూరోకెమిస్ట్రీ ఫ్రాన్స్ ట్రావెల్ అవార్డు



బయోటెక్నాలజీలో పిహెచ్డి స్కాలర్ అయిన లక్ష్మీ సౌమ్య ఈమని ప్రతిష్టాత్మక న్యూరోకెమిస్ట్రీ ఫ్రాన్స్ ట్రావెల్ అవార్డును గెలుచుకున్నారని కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ సంతోషంగా వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన ఏకైక స్కాలర్ గా లక్ష్మీ సౌమ్య ఆగస్టు 14 నుండి 24 వరకు యుఎస్ఎలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు హాజరవుతారు. ఈ అవార్డు ఆమె ప్రఖ్యాత పరిశోధనా కేంద్రానికి ప్రయాణించడానికి వీలు కల్పిస్తుంది, అక్కడ ఆమె నాడీ సంబంధిత రుగ్మతలపై తన వినూత్న పరిశోధన ను కొనసాగించనున్నారు మరియు ఈ రంగంలోని అగ్రశ్రేణి శాస్త్రవేత్తలతో కలిసి పనిచేయనున్నారు. ఆగస్టు 25న భారతదేశానికి తిరిగి వచ్చే ముందు ఆమె తన పరిశోధనలను ప్రపంచ నిపుణులతో ఈ సదస్సులో భాగంగా పంచుకుంటారు. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ , "విశ్వవిద్యాలయంలో, మేము ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నాము. ఏఐ మరియు ఎంఎల్ యొక్క శక్తితో సాంప్రదాయ విధానాలను మిళితం చేయడం ద్వారా, మేము న్యూరోసైన్స్ మరియు మానసిక ఆరోగ్య పరిశోధన యొక్క సరిహద్దులను అధిగమించడానికి ప్రయత్నిస్తున్నాము. పారిస్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ మరియు సోర్బోన్ విశ్వవిద్యాలయం వంటి గౌరవనీయ సంస్థలతో మా భాగస్వామ్యాలు ప్రపంచవ్యాప్తంగా మా కార్యకలాపాలను విస్తరించడానికి మరియు ప్రభావవంతమైన శాస్త్రీయ పురోగతిని నడిపించడంలో మాకు సహాయపడుతున్నాయి " అని అన్నారు.

## నాన్-స్టేట్ రన్ కంపెనీల నాల్గవ ఎడిషన్లో యాక్సిస్ బ్యాంక్




ముంబై: బర్గుండి ప్రైవేట్, యాక్సిస్ బ్యాంక్ ప్రైవేట్ బ్యాంకింగ్ వ్యాపారం మరియు హురున్ ఇండియా, భారతదేశంలోని 500 అత్యంత విలువైన కంపెనీల జాబితా యొక్క నాల్గవ ఎడిషన్ '2024 బర్గుండి ప్రైవేట్ హురున్ ఇండియా 500'ను ప్రారంభించాయి. ఈ కంపెనీలు వాటి విలువ ప్రకారం ర్యాంక్ చేయబడతాయి, లిస్టెడ్ కంపెనీలకు మార్కెట్ క్యాపిటలైజేషన్ మరియు నాన్-లిస్టెడ్ కంపెనీలకు వాల్యుయేషన్లుగా నిర్వచించబడ్డాయి. ఈ జాబితాలో ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీలు మరియు విదేశీ మరియు భారతీయ కంపెనీల అనుబంధ సంస్థలను మినహాయించి, భారతదేశంలో ప్రధాన కార్యాలయం ఉన్న కంపెనీలు ప్రత్యేకంగా ఉన్నాయి. '2024 Bబర్గుండి ప్రైవేట్ హురున్ ఇండియా 500" జాబితాలో చేర్చడానికి అర్హత పొందడానికి, కంపెనీలు 13 డిసెంబర్ 2024 నాటికి 1.1 బిలియన్లకు సమానమైన రూ 9,580 కోట్ల కనిష్ట విలువను కలిగి ఉండాలి. ఈ జాబితాలోని కంపెనీల సగటు వయస్సు 43 సంవత్సరాలు.యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమితాబ్ చౌదరి మాట్లాడుతూ "భారతదేశంలోని అత్యంత విలువైన 500 కంపెనీలను జరుపుకోవడానికి హురున్ ఇండియాతో మరోసారి భాగస్వామ్యం కావడం పట్ల బుర్గుండి ప్రైవేట్ సంతోషిస్తోంది.

## ఫ్లాట్గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 29 పాయింట్లు, నిఫ్టీ 14 పాయింట్లు చొప్పున నష్టం




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (Stock market) ఫ్లాట్గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు చివరకు ఫ్లాట్గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 76,073.71 (క్రితం ముగింపు 75,996.86) వద్ద ఫ్లాట్గా ట్రేడింగ్ మొదలుపెట్టింది. రోజంతా తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. ఇంట్రాడేలో 75,531.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 20 పాయింట్లు తగ్గి 75,967 వద్ద ముగిసింది. నిఫ్టీ 14 పాయింట్లు నష్టంతో 22,945 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.96 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ఇండ్ బ్యాంక్, ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్యూఎల్, ఐటీసీ, టీసీఎస్, సన్ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు నష్టపోయాయి. ఎన్టీపీసీ, టెక్మహీంద్రా, జొమాటో, పవర్గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, బజాజ్ఫైనాన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,925.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## రాఫెల్ మరియు ఎల్ అండ్ టి అవగాహన ఒప్పందం

RAFAEL SMART AND TO THE POINT
L&T Hydrocarbon

ముంబై 5: రాఫెల్ అడ్వాన్స్డ్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ (రాఫెల్) మరియు లార్సెన్ & టూబ్రో ఏరో ఇండియా 2025 సందర్భంగా, ట్రోఫీ (యాక్టివ్ ఏపిఎస్ (ప్రొటెక్షన్)లో ట్రోఫీని అందించడానికి ఉద్దేశించిన అవగాహన ఒప్పందం పై సంతకం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశాయి కీలకమైన మరియు అభివృద్ధి చెందు తున్న సాంకేతికతలకు స్వదేశీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి మరియు 'ఆత్మనిర్భర్ భారత్' మరియు 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' విజన్తో సమలేఖనం చేయడానికి అంతర్జాతీయ సహకారాన్ని ఏర్పరచ డానికి భారత ప్రభుత్వం యొక్క చొరవకు ఈ సహకారం అనుగుణంగా ఉంది.

రాఫెల్ అడ్వాన్స్డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సీఈఓ యోవ్ టర్గోమెన్ సహకారం ప్రాముఖ్యత పై మాట్లాడతూ : "ట్రోఫీ ఏపిఎస్ కోసం రాఫెల్ మరియు ఎల్ అండ్ టి మధ్య భాగస్వామ్యం రెండు కంపెనీలకు ఒక ప్రధాన మైలురాయి. ఇది భారత సాయుధ దళాల కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా భారతదేశ రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థ మరియు దేశం కార్యాచరణ సంసిద్ధతకు మా నిబద్ధతను కూడా పెంచుతుంది. రాఫెల్ మరియు కలిసి, ప్రపంచ స్థాయి సాంకేతికతల ద్వారా భారతదేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయన్నారు.

## బంధన్ మ్యూచువల్ ఫండ్ నిఫ్టీ తదుపరి 50 ఇండెక్స్ ఫండ్

Bandhan AMC

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ నిఫ్టీ నెక్స్ 50 ఇండెక్స్ ఫండ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది నిఫ్టీ నెక్స్ట్ 50 ఇండెక్స్ను ట్రాక్ చేసే ఓపెన్-ఎండ్ స్కీమ్, ఇది భారతదేశంలోని టాప్ 100 లిస్టెడ్ స్టాక్లలో నిఫ్టీ 50కి మించిన ర్యాంక్ ఉన్న 50 కంపెనీలను కలిగి ఉంది. లార్జ్ క్యాప్స్గా వర్గీకరించబడినప్పుడు, ఈ కంపెనీలు మిడ్ మరియు స్మాల్ క్యాప్స్ లాంటి వృద్ధి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. కొత్త ఫండ్ ఆఫర్ , 13 ఫిబ్రవరి 2025న తెరవబడిగళవారం, 25 ఫిబ్రవరి 2025న ముగుస్తుంది. బంధన్ నిఫ్టీ నెక్స్ 50 ఇండెక్స్ ఫండ్లో పెట్టుబడిని లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు, ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు మరియు నేరుగా ఆన్లైన్లో చేయవచ్చు. నిఫ్టీ నెక్స్ 50లో అవకాశం గురించి బంధన్ ఏఎంసి సిఈఓ విశాల్ కపూర్ , మాట్లాడుతూ "నిఫ్టీ నెక్స్ 50 ఇండెక్స్ పెట్టుబడిదారులకు ఇంకా అధిక వృద్ధి దశలో ఉన్న బాగా స్థిరపడిన కంపెనీలకు యాక్సెస్ను అందిస్తుంది. వినియోగదారు విచక్షణ, ఎఫ్ఎంసిజి, ఐటి మరియు మరిన్ని రంగాలలో విస్తరించి ఉన్న ఈ సూచికలో చెప్పుకోదగ్గ సంభావ్యత కలిగిన పరిశ్రమ అంతరాయాలను కలిగి ఉంటుంది. గత తొమ్మిదేళ్లలో, ఈ ఇండెక్స్ నుండి 24 కంపెనీలు నిఫ్టీ 50లోకి మారాయి, భవిష్యత్ మార్కెట్ లీడర్లకు లాంచ్ప్యాడ్గా దీన్ని బలోపేతం చేసింది. చారిత్రాత్మకంగా, ఇది బహుళ మార్కెట్ సైకిళ్లలో నిఫ్టీ 50ని అధిగమించింది. ఇటీవలి మార్కెట్ కరెక్షన్తో ఇండెక్స్ను 20% పైగా కిందకు నెట్టడం మరియు దాని ఐదేళ్ల సగటు కంటే తక్కువ ట్రేడింగ్ చేయడంతో, గత ట్రెండ్లు అటువంటి దశలు తరచుగా బలమైన రికవరీలను అనుసరించాయని సూచిస్తున్నాయి. బంధన్ నిఫ్టీ నెక్స్ 50 ఇండెక్స్ ఫండ్ పెట్టుబడిదారులకు అనుకూలమైన సమయంలో ఈ సెగ్మెంట్ యొక్క దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యంలో పాల్గొనే అవకాశాన్ని అందిస్తుందన్నారు.

## స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ తృతీయ ఆర్థిక ఫలితాలు

STRING METAVERSE LTD.
A Web3.0 Enterprise

హైదరాబాద్ : స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ భారతీయ స్టాక్ మార్కెట్లలో జాబితా చేయబడిన మొదటి వెబ్ 3.0 కంపెనీ, ఆర్థిక ఏడాది 25 మూడవ త్రైమాసికానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ రూ.115.69 కోట్ల ఏకీకృత రాబడిని మరియు పన్ను తర్వాత లాభం ?10.21 కోట్లను నివేదించింది, ఇది Q2తో పోలిస్తే రాబడిలో 31.75% పెరుగుదల మరియు పాట్ లో 51.26% పెరుగుదలను సూచిస్తుంది.

స్ట్రింగ్ మెటావర్స్ వ్యూహాత్మక ఉత్పత్తి లాంచ్ లు మరియు పర్యావరణ వ్యవస్థ విస్తరణ ద్వారా త్వరితగతిన వినియోగదారు స్వీకరణను అనుభవిస్తూనే ఉంది. తృతీయ త్రైమాసికంలో, కంపెనీ స్ట్రింగ్ ఆర్కేడ్ను పరిచయం చేసింది, ఇది ప్యాక్-మ్యాన్ మరియు స్నేక్ వంటి క్లాసిక్ రెట్రో గేమ్లను అందించే గేమింగ్ ప్లాట్ ఫారమ్, ఫ్లాపీ బర్డ్ మరియు డూడుల్ జంప్ వంటి ఆధునిక మొబైల్ హిట్ లతో పాటుగా అన్నీ టోన్ బ్లాక్ చెయిన్ ద్వారా ఆధారితం. అదనంగా, స్ట్రింగ్ స్పిన్విన్, టెలిగ్రామ్లో ఫ్రీ-టు-ప్లే రౌలెట్ గేమ్ ప్రారంభం, 60 రోజుల కంటే తక్కువ వ్యవధిలో 500,000 మంది వినియోగదారులను ఆకర్షించింది.

భవిష్యత్ వృద్ధి కోసం విజన్ కంపెనీ సిఈఓ సంతోష్ అల్లురు, కంపెనీ మాట్లాడుతూ "స్ట్రింగ్ ఎకోసిస్టమ్లో మా యూజర్ బేస్ యొక్క వేగవంతమైన వృద్ధితో పాటు, మా బ్లాక్చెయిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియుఏఐ - ఆధారిత డిజిటల్ అడ్వైజరీ సేవల విస్తరణతో పాటు, మేము రాబోయే మూడు సంవత్సరాల్లో 100% కార్గ్ని సాధించగలమన్న నమ్మకంతో ఉన్నామన్నారు.

## ఫైనాన్షియల్ టైమ్స్ గ్లోబల్ ఎంబిఏ ర్యాంకింగ్ 2025




ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మరోసారి భారతదేశంలోని ప్రీమియర్ బిజినెస్ స్కూల్గా అగ్రస్థానాన్ని పొందింది మరియు ఈరోజు విడుదల చేసిన ఫైనాన్షియల్ టైమ్స్ గ్లోబల్ ఎంబిఏ ర్యాంకింగ్ 2025లో ప్రపంచవ్యాప్తంగా #27 ర్యాంకింగ్కు పెరిగింది.

గత సంవత్సరం #31 గ్లోబల్ ర్యాంకింగ్ నుండి ఈ నాలుగు స్థానాల జంప్ ఐఎస్బి తన బోధనాశాస్త్రంలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల యొక్క నిరంతర సాధనను ప్రతిబింబిస్తుంది. ఆసియా ప్రాంతంలో, ఐఎస్బి తన చ5 స్థానాన్ని నిలుపుకుంటూ అగ్ర పోటీదారులలో ఒకటిగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఫలితాల గురించి ఐఎస్బి, అకడమిక్ ప్రోగ్రామ్ లు మరియు డిజిటల్ లెర్నింగ్ డిప్యూటీ డీన్ ప్రొఫెసర్ దీపా మణి మాట్లాడుతూ, "ఎఫ్టి ర్యాంకింగ్లో ఐఊఎస్బి పెరుగుదల ఆవిష్కరణ మరియు అనుకూలతపై మా స్థిరమైన దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఈ గత సంవత్సరంలోనే, మేము మేనేజ్మెంట్లో మా ఫ్లాగ్షిప్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ కోసం సమగ్ర పాఠ్యాంశ సమీక్షను చేపట్టాము, అలాగే భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార దృశ్యాన్ని నిర్వహించగల నాయకులను అభివృద్ధి చేయాలనే మా మిషన్కు అనుగుణంగా యంగ్ లీడర్ల కోసం కొత్త PGP ప్రోగ్రామ్ను ప్రారంభించాము. ఎఫ్టి ర్యాంకింగ్స్ గుర్తింపు అనేది మానేజ్మెంట్ ఎడ్యుకేషన్లో హద్దులను కొనసాగించడానికి మరియు కొత్త బెంచ్మార్క్లను సెట్ చేయడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుందన్నారు.

## "బేర్ కలెక్షన్"ను విడుదల చేసిన ఫాస్ట్రాక్




భారతదేశంలోని ప్రముఖ యూత్ ఫ్యాషన్ యాక్సెసరీస్ బ్రాండ్ అయిన ఫాస్ట్రాక్, దాని తాజా యునిసెక్స్ కలెక్షన్ బేర్ ని విడుదల చేసింది , ఇది ముడి ప్రామాణికత మరియు ఫిల్టర్ చేయని స్వీయ-వ్యక్తీకరణను జరుపుకునే ఒక వినూత్న పారదర్శక వాచ్. ప్రతిష్టాత్మక 24వ సిఐఐ ఇండియా డిజైన్ సమ్మిట్ 2024లో ఈ కలెక్షన్ ఇప్పటికే ప్రొడక్ట్ డిజైన్ కేటగిరీలో టాప్ 50 డిజైన్లలో ఒకటిగా గుర్తింపు పొందింది.

"టూ బేర్ టు కేర్" అనే ట్యాగ్లైన్తో, ఈ ప్రచారం వాచ్ యొక్క ప్రత్యేకమైన డిజైన్ను హైలైట్ చేస్తుంది, అదే సమయంలో వాచ్ను ధరించేవారిని తాము ఎవరో చూపించడానికి భయపడని వారిని వేడుక జరుపుకుంటుంది.

ఆవిష్కరణ సందర్భంగా ఫాస్ట్రాక్ మార్కెటింగ్ హెడ్ డానీ జాకబ్ మాట్లాడుతూ, "నేటి యువత హైపర్-క్యూరేటెడ్, పిక్చర్-పర్ఫెక్ట్ కంటెంట్తో నిండిన డిజిటల్ ప్రపంచాన్ని అన్వేషిస్తుంది. కానీ తరచుగా దాచబడేవి ముడి, ఫిల్టర్ చేయని వాస్తవాలు - లోపాలు, స్లిప్-అప్లు, బ్లూపర్లు - మనల్ని అందంగా మనుషులుగా చేస్తాయి. పరిపూర్ణతను ఇష్టపడే ప్రపంచంలో మీ నిజమైన వ్యక్తిగా కనిపించడానికి ధైర్యం మరియు ప్రామాణికత అవసరం. క్షమించకుండా మానవుడిగా ఉండటం యొక్క గజిబిజి, అసంపూర్ణ మరియు అద్భుతమైన నిజమైన క్షణాలను స్వీకరించేంత నిర్భయమైన వారిని మేము జరుపుకోవాలనుకుంటున్నాము!" అని అన్నారు.

## సోల్ లీడర్షిప్ కాన్క్లేవ్కు గౌరవ అతిథిగా భూటాన్ ప్రధాని



న్యూఢిల్లీ;: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో ప్రారంభించనున్న సోల్ లీడర్ షిప్ కాన్ క్లేవ్ యొక్క మొదటి ఎడిషన్ ప్రారంభ సమావేశానికి గౌరవ అతిథిగా భూటాన్ ప్రధాన మంత్రి దాషో షెరింగ్ టోబ్గే హాజరుకానున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ శుక్రవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ సమావేశం జరుగనుంది. భూటాన్ యొక్క ప్రత్యేకమైన స్థూల జాతీయ సంతోష సూచికకు బలమైన ప్రచారకుడు అయిన శ్రీ దాషో షెరింగ్ టోబ్గే ఐక్యరాజ్యసమితి, టెడ్ మరియు వివిధ అంతర్జాతీయ సమావేశాలలో నాయకత్వం, పరిరక్షణ, వాతావరణ మార్పు, పేదరికం, ప్రజాస్వామ్యం మరియు ఆనందంపై ప్రసంగించారు. సోల్ లీడర్ షిప్ కాన్క్లేవ్ కోసం తన కీలకోపన్యాసంలో ఆయన తన జీవిత ప్రయాణం నుండి నాయకత్వ పాఠాలను పంచుకుంటారు. ముఖ్యంగా, భూటాన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పరివర్తన చెందడంలో ఆయన కీలక భూమిక పోషించారుబీ భూటాన్ లో నమోదైన మొట్టమొదటి రాజకీయ పార్టీ అయిన పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు, దీనికి ఆయన అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

## మహా కుంభమేళాలో ఎయిర్టెల్ పేమెంట్స్ సేవలు

Payments Bank

తన కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ సరళంగా, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ అనుభవాన్ని అందిస్తూ, భక్తులు, వ్యాపారులు ఇద్దరికీ మహా కుంభమేళాలో అనుభవాన్ని మెరుగుపరుస్తోంది. ఒక వైపు లక్షలాది మంది భక్తులు పవిత్ర స్నానం చేస్తుండగా, బ్యాంక్ ఆర్థిక సేవలను సులభంగా పొందేలా చేస్తూ, సురక్షితమైన లావాదేవీలను నిర్ధారిస్తోంది. ఇక్కడ కార్యక్రమాలన్నీ సజావుగా నిర్వహించేందుకు సహకారాన్ని అందిస్తోంది. ఈ ప్రయత్నం అతిపెద్ద మతపరమైన సమావేశాలలో ఒకటైన కుంభమేళాలో ఆధ్యాత్మిక ప్రయాణానికి మద్దతు ఇవ్వడమే కాకుండా, ప్రపంచంలోని డిజిటల్ ఆర్థిక చేరికను బలోపేతం చేస్తుంది. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు చేస్తున్న తన ప్రయత్నాలలో భాగంగా, ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ విశాలమైన మేళా మైదానంలో పది (10) వ్యూహాత్మక ప్రదేశాల్లో ఉన్న కియోస్క్లను ఏర్పాటు చేసింది. ఈ కియోస్కు అవసరమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుండగా, భక్తులు తమ ఖాతాల నుంచి నగదు డ్రా చేసుకునేందుకు లేదా ఏదైనా బ్యాంకు ఖాతాకు నిధులను బదిలీ చేసేందుకు అవకాశం కల్పిస్తాయి. ఆధార్-లింక్ అయిన బ్యాంక్ ఖాతా ఉన్న ఏ బ్యాంకు వినియోగదారుడు అయినా ఈ సేవల ప్రయోజనాన్ని పొందవచ్చు. ఇది నగదు నిర్వహణ సవాళ్లను పరిష్కరించేందుకు, భక్తులు తమ సందర్శన సమయంలో అవసరమైనప్పుడు తమకు కావలసిన నగదును పొందేలా నిర్ధారించుకునేందుకు సహాయపడుతుంది.

## 1 ఏప్రిల్ నుండి ఇంపోర్ట్ కంట్రోల్ సిస్టం



ద యూరోపియన్ యూనియన్ ఇంపోర్ట్ కంట్రోల్ సిస్టం 2 ఇప్పటికే ఉన్న గగన, సముద్ర మరియు ఇన్ ల్యాండ్ వాటర్ వే సదుపాయాలకు అదనంగా రోడ్డు మరియు రైలు మార్గాలు సహా అన్ని రవాణా విధానాల కోసం ప్రామాణికమైన, ప్రీ-అరైవల్ కస్టమర్స్ ప్రక్రియను ప్రవేశపెట్టడం ద్వారా EUలోకి ప్రవేశించే సరుకుల భద్రత మరియు రక్షణను మెరుగుపరిచే లక్ష్యాన్ని కలిగి ఉంది. రావడానికి ముందే ఖచ్చితమైన మరియు పూర్తి ఎంట్రీ సమ్మరి డిక్లరేషన్స్ డేటా సమర్పించవలసిందిగా ఆదశించడం ద్వారా రాబోతున్న సరుకులతో కలిగే ప్రమాదాలను మెరుగ్గా అంచనా వేయడానికి కస్టమర్స్ అధికారులకు ఐసిఎస్ 2 వీలు కల్పిస్తుంది, తద్వారా కస్టమర్స్ నేరాలను నివారించి మరియు పోరాడటంలో EU సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు అంతిమంగా సురక్షితమైన మరియు మరింత భద్రతతో కూడిన వాణిజ్య వ్యాపారాన్ని నిర్ధారిస్తుంది. 1 ఏప్రిల్ 2025 నుండి, రోడ్డు మరియు రైలు వాహకాలు ఈయు లేదా దాని ద్వారా పంపించిన సరుకుల పై డేటాను పూర్తి ఈఎన్ఎస్ ద్వారా కేటాయించాలి. ఈ రవాణా విధానాలను ఉపయోగించి వాహనాలను రవాణా చేసే తపాలా మరియు ఎక్స్ప్రెస్ క్యారియర్లకు, అదే విధంగా లాజిస్టిక్స్ ప్రొవైడర్స్ వంటి ఇతర పార్టీలకు కూడా ఈ బాధ్యత వర్తిస్తుంది. కొన్ని పరిస్థితులలో, ఈయులో నిర్ణయించబడిన తుది కన్సైనీలు కూడా ICS2లో ENS డేటాను సమర్పించాలి.

## కేంబ్రిడ్జ్ చెక్ పాయింట్ టెస్ట్ సిరీస్ విస్తరణ

CAMBRIDGE
cambridge.org/internationaleducation

కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ & అసెస్ మెంట్ (కేంబ్రిడ్జ్)లోని ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ గ్రూప్, ఈ రోజు తన కేంబ్రిడ్జ్ చెక్ పాయింట్ పరీక్షల శ్రేణిని విస్తరించనున్నట్లు ప్రకటించింది, ఇది పాఠశాలలు ప్రాథమిక మరియు దిగువ మాధ్యమిక విద్యార్థుల అభ్యాస అవసరాలను గుర్తించడంలో వారి పాత్రకు విలువైనవి. 101 దేశాల్లోని 1600 పాఠశాలలు తమ అభ్యాసకుల పనితీరు యొక్క అంతర్జాతీయ బెంచ్మార్క్ ను పొందేందుకు గత సంవత్సరం కేంబ్రిడ్జ్ చెక్ పాయింట్ పరీక్షలను ఉపయోగించాయి మరియు కేంబ్రిడ్జ్ పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ను తీర్చడానికి 2026 నుండి మే మరియు అక్టోబర్లలో ఉన్నవారికి తదుపరి ఎంపికగా మార్చిలో మూడవ టెస్ట్ సిరీస్ను ప్రవేశపెడుతోంది. కేంబ్రిడ్జ్ చెక్ పాయింట్ పరీక్షలు గణితం, ఇంగ్లీష్ మరియు సైన్స్ లో పురోగతిని అంచనా వేస్తాయి మరియు సాధారణంగా కేంబ్రిడ్జ్ ప్రైమరీ (10 నుండి 11 సంవత్సరాల వయస్సు) లేదా లోయర్ సెకండరీ విద్య (వయస్సు 13 నుండి 14) చివరిలో అభ్యాసకులు తీసుకుంటారు. పరీక్షలు కేంబ్రిడ్జ్ ఎగ్జామినర్లచే గుర్తించబడతాయి. హైదరాబాదులోని సంక్తా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమలతా సంజయ్ మాట్లాడుతూ, "అసెస్మెంట్లకు మించి, కేంబ్రిడ్జ్ చెక్పాయింట్ పరీక్షలు మా అభ్యాసకుల అవసరాల గురించి సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి విలువైన డేటాను అందిస్తాయి మరియు వారి పనితీరుపై ప్రపంచ దృష్టికోణాన్ని అందిస్తాయి. ఈ వ్యక్తిగతీకరించిన విశ్లేషణ ప్రతి విద్యార్థి యొక్క అభ్యాస ప్రయాణాన్ని మెరుగుపరచడం ద్వారా మరింత లక్ష్య మద్దతును అందించడానికి మాకు సహాయం చేస్తుంది. అదనంగా, ఈ మార్పు విద్యా సంవత్సరం ప్రారంభంలో మరింత ప్రభావవంతంగా ప్లాన్ చేయడంలో మాకు సహాయపడుతుంది, బోధన మరియు అభ్యాసానికి చక్కటి నిర్మాణాత్మక విధానాన్ని నిర్ధారిస్తుంది. అన్ని పరీక్షల సమకాలీకరణ స్వాగతించదగిన దశ, ఇది మా వంటి కేంబ్రిడ్జ్ పాత్వే పాఠశాలలకు మరింత స్థిరత్వం మరియు స్పష్టతను తీసుకువస్తుందన్నారు

## హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్ రూ.3.5 కోట్లు

THE HABITATS TRUST

నోయిడా : భారతదేశ సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించేందుకు కట్టుబడిన లాభాపేక్షలేనిసంస్థ హాబిటాట్స్ ట్రస్ట్, ది హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్స్ తన 8వ ఎడిషన్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఎడిషన్ ముఖ్యాంశం ది హాబిటాట్స్ ట్రస్ట్ రీసెర్చ్ గ్రాంట్ను పరిచయం చేస్తుండగా, ఇది పర్యావరణ పరిరక్షణ, సామాజిక మరియు సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. దరఖాస్తులు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 17 వరకు పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫైనల్స్కు చేరుకున్న వారి వివరాలను అక్టోబర్ 2025లో ప్రకటిస్తారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు www.thehabitatstrust.orgలో దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చేందుకు, ఈ ఏడాది చరిత్రలో అతిపెద్ద ఫండింగ్ సైకిల్ రూ.3.5 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. దరఖాస్తు సమర్పణ తేదీలుఫిబ్రవరి 15 నుంచి మార్చి 17, 2025 వరకు ం గత ఏడాది నిధులను అందుకున్న వారు లక్షద్వీప్ ద్వీపసమూహంలో అంతరించిపోతున్న నీలి తిమింగలాలను నిష్క్రియాత్మక శబ్ద పర్యవేక్షణను ఉపయోగించి అధ్యయనం చేసే సీటాసియన్ మరియు బయోఅకౌస్టిక్స్ నిపుణురాలు దివ్య పనికర్బీ గడ్డి మరియు గుజ్జర్ పశువుల కాపరులతో కూడిన సముదాయం నేతృత్వంలోని పర్యావరణ పర్యాటకం ద్వారా హిమాచల్ ప్రదేశ్లోని కాంగ్రాలో తీవ్రంగా అంతరించిపోతున్న రాబందుల ఆవాసాలను రక్షిస్తున్న మాల్యశ్రీ భట్టాచార్యబీ పర్యవేక్షణ.

సూర్య
విజయవాడ
బుధవారం
19 ఫిబ్రవరి 2025


# మహా కుంభమేళాలో 55కోట్ల మంది పుణ్యస్నానాలు

● యూపీ సర్కార్ ప్రకటన ● ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళా ● ఊహించని రీతిలో తరలివస్తున్న భక్తులు

మహాకుంభ్‌నగర్: ప్రయాగ్రాజ్లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు (Kumbh Mela) ఊహించని రీతిలో భక్తులు తరలివెళ్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమనార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్రాజ్కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం పేర్కొంది.



# వాక్ స్వాతంత్ర్యం పేరుతో ఏదైనా మాట్లాడుతారా?

● యూట్యూబర్ రణ్‌వీర్‌కు 'సుప్రీం' ప్రశ్న! ● అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్ లు నమోదు
● అతడికి రక్షణ కల్పిస్తూ పలు ప్రశ్నలు సంధించిన ధర్మాసనం ● మెదడులో మలినం పెద్ద ఎత్తు పేరుకుపోయిందని వ్యాఖ్యలు

డిల్లీ: వివాదాస్పద యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా పై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. వాక్స్వాతంత్ర్యం పేరుతో సామాజిక కట్టుబాట్లను గాలికొదిలేసి నోటికొచ్చింది మాట్లాడతారా? అని మండిపడింది.
'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారంపై ప్రశ్నించిన తీరు పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్లు నమోదు కావడంతో పాటు బెదిరింపులు వస్తుండటంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీంతో ఈ పిటిషన్పై మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం అరెస్టు నుంచి అతడికి రక్షణ కల్పిస్తూ పలు ప్రశ్నలు సంధించడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది.
యూట్యూబ్ షోలో అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు అతడి మెదడులో పేరుకుపోయిన మలినాన్ని బయటపెట్టాయి. ఇవి అతడి వక్రబుద్ధిని సూచిస్తున్నాయి. మేం ఎందుకు రక్షించాలి?
వాక్ స్వాతంత్ర్యం పేరుతో సామాజిక నిబంధనలకు విరుద్ధంగా నోటికొచ్చింది మాట్లాడటానికి ఎవరికీ అనుమతి లేదు.
సామాజిక విలువలంటే ఏమిటో, ఉన్న పరిమితులేంటో మీకు తెలుసా? సమాజానికి కొన్ని విలువలు ఉంటాయి. కచ్చితంగా వాటిని గౌరవించి తీరాల్సిందే. మీరు వాడిన పదాలు ఎంతోమంది మహిళలు, బాలికలు, తల్లిదండ్రులనే కాదు.. సమాజం సైతం సిగ్గుపడేలా చేస్తాయి. నువ్వు, నీ అనుచరులు ఆ స్థాయి దుర్మార్గానికి దిగజారారు.
ఇది అసభ్యత కాకపోతే మరేంటీ? మీపై నమోదైన ఎఫ్ఐఆర్లను మేం ఎందుకు కొట్టేయాలి, ఎందుకు ఎఫ్ఐఆర్లను క్లబ్ చేయాలి?
పాపులారిటీ కోసం అలాంటి పదాలు మాట్లాడి.. బెదిరింపుల వరకు తెచ్చుకున్నారు. ఈ వ్యాఖ్యలపై రణ్వీర్ అల్హాబాదియాపై ఇంకో ఎఫ్ఐఆర్ నమోదైనా.. అతడిని



అరెస్టు చేయరాదు.
అల్హాబాదియా తన పాస్పోర్టును ఠానే పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలి. కోర్టు ఆమోదం లేకుండా అతడు దేశం విడిచి వెళ్లకూడదు.
అల్హాబాదియా గానీ, అతడి స్నేహితులు గానీ తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఏ ప్రదర్శనా చేయరాదు.
ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్లు నమోదైన మహారాష్ట్ర, అస్సాం పోలీసులకు సహకరించాలి.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్



న్యూఢిల్లీ : భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్గా వివేక్ జోషి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకంపై తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం నియమితులైన తొలి సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నిలిచారు.
ఎన్నికల ప్రధాన కమిషనర్గా ఉన్న రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో ముగియనుండటం వల్ల నూతన సీఈసీని ఎంపిక చేశారు. అంతకుముందు ఇదే అంశంపై సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతికి సిఫార్సు చేసింది. రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆ వెంటనే అధికారిక ప్రకటనలు విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం చేపట్టిన తొలి ఎంపికలు ఇవి. ప్రస్తుతం ఎన్నికల కమిషనర్గా జ్ఞానేశ్ సీఈసీగా బాధ్యతలు చేపట్టనున్నందున ఆయన స్థానంలో ఈసీగా వివేక్ జోషిని ఎంపిక చేశారు. సుఖ్బీర్ సింగ్ సంధు ఇప్పటికే మరో ఈసీగా ఉన్నారు.

# ఉక్రెయిన్ యుద్ధం ముగింపుకు అంకురార్పణ

● అమెరికా-రష్యా తొలివిడత చర్చలు మొదలు..! ● మూడేళ్ల తర్వాత అమెరికా-రష్యాల నడుమ చర్చలు

వాషింగ్టన్ : అమెరికా-రష్యా దేశాలు ఏళ్ల తర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధ ముగింపు కోసం అధికారికంగా చర్చలు మొదలుపెట్టాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్లోని దిర్షియా ప్యాలెస్ వీటికి వేదికైంది. అమెరికా-రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లవ్రోవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధానికి ఎలా ముగింపు పలకాలన్న అంశం వీరి మధ్య ప్రధానంగా చర్చకు వచ్చింది.
అమెరికా పశ్చిమాసియా దూత స్టీవ్ విట్కాఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మరోపక్క రష్యా తరఫున క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉస్కోవ్ కూడా హాజరయ్యారు. సౌదీ అరేబియా మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్, జాతీయ భద్రతా సలహాదారు ముసాద్ బిన్ మహమ్మద్ అల్ అబియన్ ఈ చర్చల్లో భాగం కావడం విశేషం. 2022 జెనీవాలో మీటింగ్ తర్వాత ఇరు దేశాల దౌత్యవేత్తలు భేటీ కావడం ఇదే తొలిసారి.
ఈ సమావేశంపై అమెరికా స్పందిస్తూ.. ఇది చర్చల ప్రారంభం కాదని.. యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా ఉందో లేదో తెలుసుకోవడానికని పేర్కొన్నారు. ఇక మాస్కో ప్రతినిధి మాట్లాడుతూ తాము అమెరికాతో సంబంధాలను సాధారణంగా చేసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**అమెరికన్ జాతీయుడికి స్వేచ్ఛ..**

మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నాడనే ఆరోపణలపై ఫిబ్రవరి 7వ తేదీన రష్యాలోని వ్నుకోవ్ విమానాశ్రయంలో అరెస్టైన కలోబ్ బేయర్స్ అనే 28 ఏళ్ల యువకుడిని వదిలిపెట్టారు. ఈ విషయాన్ని రష్యా మీడియా సంస్థలు వెల్లడించాయి. కలోబ్



ఇస్తాంబుల్ నుంచి తన ప్రేయసితో ప్రయాణిస్తుండగా కస్టడీలోకి తీసుకొన్నారు. అతడిపై నేరం రుజువైతే 10 ఏళ్ల జైలు శిక్షపడేది. మాస్కో-వాషింగ్టన్ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే చర్యల్లో భాగంగా అతడిని విడుదల చేసినట్లు తెలుస్తోంది.

# ఆరోపణల్ని నిరూపిస్తే రాజీనామా చేస్తా

భాజపా ఎమ్మెల్యేలకు దీదీ సవాల్
బంగ్లాదేశ్ ఛాందసవాదులతో దీదీ సంబంధం ఉందని బిజెపి ఆరోపణలు



కోల్కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ వేదికగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ భాజపా ఎమ్మెల్యేలకు సవాల్ విసిరారు. బంగ్లాదేశ్ ఛాందసవాదులతో తనకు సంబంధం ఉందని నిరూపిస్తే.. తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. బంగ్లాదేశ్ ఛాందసవాదులతో చేతులు కలిపారంటూ భాజపా ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో దీదీ మాట్లాడుతూ.. భాజపా తీరుపై విరుచుకుపడ్డారు.
వాక్ స్వాతంత్ర్యం పేరుతో ఏదైనా మాట్లాడతారా?: యూట్యూబర్ రణ్వీర్కు 'సుప్రీం' ప్రశ్న!
"అసెంబ్లీలో మాట్లాడటానికి అనుమతించడంలేదని భాజపా ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేస్తున్నారు. విద్వేషాలను వ్యాప్తి చేయడానికి, ప్రజల్ని విభజించడానికి వారికి వాక్ స్వాతంత్ర్యం అనుమతించదు. భాజపా మతాన్ని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోంది. నేను జాతీయ భద్రత లేదా విదేశాంగ విధానం వంటి అంశాల జోలికి వెళ్లను.. కానీ, అమెరికా నుంచి అక్రమవలసదారుల్ని గొలుసులతో బంధించి వెనక్కి పంపించడం సిగ్గుచేటు. వారిని అమెరికా నుంచి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం విమానాలు పంపాలి. భాజపా ఎమ్మెల్యేలు నన్ను ఎదుర్కొనేందుకు భయపడుతున్నారు.. అందుకే నేను సభలో మాట్లాడుతున్నప్పుడు బాయ్కాట్ చేసి వెళ్లిపోతున్నారు" అని ఆక్షేపించారు.

## సూడాన్‌లో మారణహోమం..!

మూడు రోజుల్లో 200 మంది మృతి



సూడాన్: ఆఫ్రికా దేశమైన సూడాన్లో పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు దారుణానికి పాల్పడ్డాయి. వైట్ నైల్ రాష్ట్రంలో మారణహోమం సృష్టిస్తున్నాయి. ఈ నెల 15 నుంచి వారు చేస్తున్న దాడుల్లో 200 మందికిపైగా ప్రజలు మృతిచెందినట్లు 'ఎమర్జెన్సీ లాయర్స్' బృందం పేర్కొంది. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది. రక్తపాతం ఇంకా కొనసాగుతోందని తెలిపింది. వైట్ నైల్ రాష్ట్రంలోని భద్రతాబలగాలు లేని అల్-కదారిస్, అల్-ఖేల్వాత్ గ్రామాలలోని పలు ప్రాంతాలను ఎంచుకొని అక్కడి ప్రజలపై ఆర్ఎస్ఎఫ్ బలగాలు దాడి చేసినట్లు లాయర్లు పేర్కొన్నారు.
మహిళలను, బాలికలను కిడ్నాప్ చేయడం, ఆస్తులను దోచుకోవడం వంటి అకృత్యాలకు పాల్పడ్డారని తెలిపారు. అంతే కాకుండా నైలు నది దాటి పారిపోవడానికి ప్రయత్నించిన అనేక మంది ప్రజలను వెంటాడి మరీ కాల్చి చంపారని..మిగిలిన వారు నదిలో మునిగి ప్రాణాలు విడిచారని అన్నారు.
2023 ఏప్రిల్ లో సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దెల్ ఫత్తా అల్-బుర్హాన్ అతడి మాజీ డిప్యూటీ, ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొనడంతో ఇరువర్గాల మధ్య దాడులు ప్రారంభమయ్యాయి.
సూడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్ , ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య జరిగిన దాడుల వల్ల 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 16,650 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. కోటి మందికి పైగా సూడాన్ను వదిలివెళ్లినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

# 20న ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారం

● 50 మంది సినీతారలు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యే అవకాశం ● భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వ వర్గాలు

డిల్లీ: 26 ఏళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి వస్తుండటంతో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున సినీ తారలు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.
ఫిబ్రవరి 20న (గురువారం) సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. ప్రఖ్యాత రామ్లీలా మైదాన్లో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణస్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇక, 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్రమంత్రులు, భాజపా అగ్రనేతలు ఈ మెగా ఈవెంట్కు రానున్నారట.

**19న దిల్లీ భాజపా శాసనసభా పక్షం భేటీ**

వీరితోపాటు దిల్లీకి చెందిన పలువురు రైతులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా బాగేశ్వర్ ధీరేంద్రశాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ప్రత్యేక అతిథులుగా హాజరు కానున్నట్లు భాజపా వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో భాజపా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తెలియరాలేదు.
మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా



వినిపిస్తోంది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్పై విజయం సాధించారు. బుధవారం భాజపా శాసనసభాపక్ష భేటీ జరగనుంది. అందులో కొత్త సీఎంతో పాటు కేబినెట్ మంత్రులను ఎన్నుకోనున్నారు.

# ఎలాన్ మస్క్ 'డోజ్' ఉద్యోగి కాదు

అమెరికా అధ్యక్ష కార్యాలయం మరోసారి క్లారిటీ

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ .. అనేక శాఖల్లో ఉద్యోగాలకు కోత పెడుతున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం తాత్కాలికంగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ లో ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అమెరికా అధ్యక్ష కార్యాలయం మరోసారి క్లారిటీ ఇచ్చింది. డోజ్లో మస్క్ ఉద్యోగి కాదు. అధిపతి కాదు. ట్రంప్ సలహాదారుడిగా ఆ బాధ్యత చూస్తున్నాడు. ఆయనకు ఎటువంటి నిర్ణయాధికారాలు లేవని స్పష్టం చేసింది.
"ఎలాన్ మస్క్ యూఎస్ డోజ్ సర్వీస్ ఉద్యోగి కాదు. వైట్హౌస్లో ఇతర సీనియర్ సలహాదారుల మాదిరిగానే స్వతహాగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకునే అధికారం మస్క్కు లేదు" అని కోర్టు ఫైలింగ్లో వైట్హౌస్ వ్యవహారాల డైరెక్టర్ జోషువా ఫిషర్ పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ న్యూ మెక్సికో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఓ కేసుకు సంబంధించి వైట్హౌస్ ఈ వివరణ ఇచ్చింది.
అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన



తర్వాత ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖకు ఎలాన్ మస్క్ను సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా డోజ్ పని చేస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వివిధ శాఖల్లో వేలాది మంది ఉద్యోగులను తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. దీంతో ట్రంప్ యంత్రాంగాన్ని ఎలాన్ మస్క్ వెనకుండి నడిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
ఈ నేపథ్యంలో డోజ్కు సంబంధించి అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్తో సంప్రదింపులు చేసిన తర్వాతే ఉద్యోగుల తొలగింపు, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు. డోజ్ పనితీరును ఇటీవల ప్రశంసించిన ట్రంప్.. దావాలను పట్టించుకోకుండా దీనిని ముందుకు తీసుకెళ్లాలని ఎలాన్ మస్క్కు సూచించడం గమనార్హం.

# గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ దూకుడు

## పాతాళానికి పడిపోయిన కాంగ్రెస్

లక్నో: 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన స్థాయిలో సీట్లను సాధించలేకపోయిన బీజేపీ (ఎన్డీయే కూటమి లోని సభ్యులతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్నికల తర్వాత జరిగి వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి అధికారాన్ని తిరిగి నిలబెట్టుకుంది. అలాగే 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో భారీ విజయం సాధించి అధికారాన్ని చేపట్టే దిశగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన మున్సిపల్, నగర పంచాయతీ ఎన్నికల్లో సైతం బీజేపీ హవా కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్లో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ లక్ష్యంగా పని చేసిన బీజేపీ ఆ దిశగా ముందుకు సాగింది. చివరికి.. 68 మున్సిపల్ కార్పొరేషన్ల కు గాను 65 మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ విజయం సాధించింది. అలాగే మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్ 1, సమాజ్ వాదీ పార్టీ 2 గెలుచుకున్నాయి.
కాగా గతంలో కాంగ్రెస్ 13 మున్సిపల్ కార్పొరేషన్లలో విజయం సాధించగా తాజా ఫలితాల్లో ఒక స్థానానికి పడిపోయింది. కాగా గుజరాత్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి సి ఆర్ పాటిల్ మాట్లాడుతూ.. "ఈ రోజు గొప్ప విజయాన్ని అందించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు. గుజరాత్లో, దేశం మొత్తంలో మోడీపై ప్రజల విశ్వాసం కనిపిస్తుంది. 68 మున్సిపల్ కార్పొరేషన్లలో 68 సీట్లు గెలవాలని మేము కోరుకున్నాము. కానీ రెండు సీట్లు సమాజ్ వాదీ పార్టీ, ఒకటి కాంగ్రెస్ గెలుచుకుందని ఆయన మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. ఏది ఏమైనప్పటికి పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు 41 ఎంపీ స్థానాలను కోల్పోయిన బీజేపీ.. మూడు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటు, మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయాలు ఆ పార్టీకి కలిసొచ్చే అంశమని, ఈ విజయాలు త్వరలో ఎన్నికలు జరిగే తెలంగాణ వంటి ప్రాంతాలపై పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు

# కశ్మీర్‌కు 'కరవు' ముప్పు!

వాతావరణ శాఖ హెచ్చరికలు



శ్రీనగర్: అందాల కశ్మీరంలో ఈ ఏడాది ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో 80 శాతం లోటు వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ఈ వేసవిలో స్థానికంగా కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది."జనవరితోపాటు ఈ నెలలో కలిపి ఇప్పటివరకు 79 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇలాగే పొడి వాతావరణం కొనసాగితే కశ్మీర్ లోయవాసులకు తాగు నీటితోపాటు సాగు జలాలకు ఇక్కట్లు తప్పవు" అని వాతావరణ శాఖ వెల్లడించింది.
**అవరోధాలు దాటిన కశ్మీర్ రైలు!** జీలం, ఇతర నదుల్లో సాధారణ నీటి మట్టంతో పోలిస్తే ఈ ఏడాది ఒక మీటరు తక్కువ స్థాయిలో ప్రవాహం ఉన్నట్లు స్థానిక నీటి పారుదల, వరదల నియంత్రణ విభాగానికి చెందిన ఓఅధికారి వెల్లడించారు. మరో పక్షంరోజుల్లో వర్షం లేదా మంచు పడకుంటే పరిస్థితులు కష్టతరంగా మారేఅవకాశం ఉందన్నారు. కశ్మీర్లో అనేక నదులు కనిష్ఠ స్థాయిలో ప్రవహి స్తున్నాయి. దక్షిణ కశ్మీర్లో కొన్ని ప్రాంతాల్లో నీటి వనరులు పూర్తిగా ఎండిపో యాయి. వీటికి సంబంధించి అనేక వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు మంచు లేకపోవడంతో ఫిబ్రవరి 22 నుంచి ప్రారం భం కావాల్సిన 'ఖేలో ఇండియా' వింటర్ గేమ్స్ను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## ఆప్ మాజీ మంత్రి ప్రాసిక్యూషన్‌కు రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ కు మరిన్ని లీగల్ చిక్కులు తప్పేలా లేవు. మనీలాండరింగ్ కేసులో ఆయనపై విచారణ జరిపేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం అనుమతించారు. సత్యేంద్ర జైన్ ప్రాసిక్యూషన్కు అనుమతించాలని హోం మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 14న రాష్ట్రపతిని కోరింది.సత్యేంద్ర జైన్ను ప్రాసిక్యూట్ చేసేందుకు తగినన్ని ఆధారాలను ఎన్ఫోర్స్మెంట్ డైరక్టరేట్ సేకరించినట్టు ఎంహెచ్ఏ తెలిపింది.
దీంతో ఆయనపై లీగల్ చర్యలు తీసుకునేందుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని తాము కోరామని పేర్కొంది. రాష్ట్రపతి ఆమోదించడంతో భారతీయ నాగరిక్ సురక్షా సమితి (బీఎన్ఎస్ఎస్) 2023లోని సెక్షన్ 2018 కింద కేసు విచారణ జరుగుతుందని తెలిపింది.

# 500 బిలియన్ డాలర్ల యూఎస్ ఆఫర్..

## నో చెప్పిన జెలెన్స్కీ!

వాషంగ్ : ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిపై సౌదీ అరేబియాలో శాంతి చర్చలు జరగను న్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. ఉక్రెయిన్లో ఉన్న అరుదైన భూగర్భ ఖనిజాలు వెలికితీసేందుకు గాను ఆ దేశంతో ట్రంప్ 500 బిలియన్ డాలర్ల మేరకు డీల్ను ప్రతిపాదించినట్లు బ్రిటన్కు చెందిన ఓ వార్తాపత్రిక పేర్కొంది. ఇదే జరిగితే ఉక్రెయిన్ ఖనిజ వనరుల వల్ల అమెరికాకు 50 శాతం లాభం చేకూరనుంది.
ఉక్రెయిన్లోని అరుదైన ఖనిజాలతోపాటు చమురు, గ్యాస్, పోర్టులు, మౌలిక సదుపాయాలు సహా ఆ దేశంలోని సగభాగం సహజ వనరులపై తమకు ఆధిపత్యం ఇవ్వాలని అమెరికా కోరింది. అయితే అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ నుంచి కోరుతున్న మొత్తం రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్లపై విధించిన ఆంక్షల కంటే ఎక్కువని



బ్రిటన్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ ఒప్పందం కుదిరితే.. ఉక్రెయిన్లో భవిష్యత్ పెట్టుబడి ప్రాజెక్టుల నిబంధనలను నిర్ణయించడంలో అమెరికన్ ఫండ్ నియంత్రణ సాధించే అవకాశం ఉన్నట్లు బ్రిటన్ పత్రిక తెలిపింది.
ఏవిధంగా చూసినా, దీనివల్ల యూఎస్కే ఎక్కువ మేలు చేకూరే అవకాశం ఉండడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ డీల్ను తిరస్కరించినట్లు వెల్లడించింది.
ఇటీవల ఈ ఒప్పందం గురించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ. .ఉక్రెయిన్కు తాము 500 బిలియన్ డాలర్ల డీల్ను ప్రతిపాదించామన్నారు. దానికి జెలెన్స్కీ సైతం అంగీకరించారని తెలిపారు. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాట్లాడుతూ ఇరుదేశాలు యూఎస్కు చెందిన సంస్థలకు ఉపయోగపడే పునర్నిర్మాణ ఒప్పందాలు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తమవద్ద అరుదైన ఖనిజ నిల్వలు అధికంగా ఉన్నాయని.. వాటివల్ల అమెరికా కంపెనీలకు లాభాలు చేకూరుతాయని తెలిపారు. ఉక్రెయిన్లోనూ ఉద్యోగాలు సృష్టించ వచ్చని అన్నారు.

# అమెరికా- రష్యా చర్చల్లో కీలక పురోగతి

వాషింగ్టన్ః : అమెరికా-రష్యా దౌత్యవేత్తల మధ్య సౌదీ అరేబియా వేదికగా జరిగిన చర్చల్లో కీలక పురోగతి చోటుచేసుకుంది. రెండు దేశాల్లో రాయబార కార్యాలయాల్లో సిబ్బంది పునరుద్ధరణ, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా అవసరమైన చర్చల కోసం ఉన్నతస్థాయి బృందాల ఏర్పాటుతోపాటు ఇరు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు, ఆర్థిక సహకారం కోసం మార్గాల అన్వేషణకు ఇరు దేశాలూ అంగీకరించాయి. అయితే, డొనాల్డ్ ట్రంప్, పుతిన్ల భేటీ ఉంటుందా? అన్న విషయంపై మాత్రం స్పష్టత రాలేదు.
ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా అధికారిక చర్చలు మొదలయ్యాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్లోని దిర్షియా ప్యాలెస్ ఈ చర్చలకు వేదికైంది. అమెరికా-రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లావ్రోవ్లు పాల్గొన్నారు. భేటీ అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మీడియాతో మాట్లాడుతూ.. మూడు ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగిందన్నారు. యుద్ధం ముగింపు మార్గాలను అన్వేషించేందుకు అవసరమైన చర్చల కోసం వీలైనంత త్వరలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుకు రెండు దేశాలు అంగీకరించాయని చెప్పారు.
తాజాగా జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధికారులు మాత్రం పాల్గొనలేదు. ఇదే అంశంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఇటీవల మాట్లాడుతూ.. కీవ్ భాగస్వామ్యం లేకుండా జరిగే ఈ చర్చల ద్వారా ఎటువంటి నిర్ణయం వెలువడినా దానిని అంగీకరించమని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మరోవైపు అమెరికా మిత్రదేశాలైన యూరోపియన్ యూనియన్ కూడా తమను పక్కనపెట్టడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్ దురాక్రమణ నేపథ్యంలో అమెరికాతోపాటు ఐరోపా దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. మాస్కో ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అనేక చర్యలకు ఉపక్రమించాయి. దౌత్య సిబ్బందిపై బహిష్కరణ వేటుతో అమెరికా-రష్యా సంబంధాలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్న సంగతి తెలిసిందే.



# యుద్ధం ముగిసినట్లేనా?

## ఉక్రెయిన్‌పై అమెరికా, రష్యా శాంతి చర్చలు.. పురోగతి ఎందాకానని సర్వత్రా ఉత్కంఠ

**దాదాపు మూడేళ్లుగా రష్యా%-%ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ముగించడానికి అడుగులు పడుతున్నాయి. ఇటీవలే తను అధికారంలోకి రాగానే సౌదీ అరేబియాలో శాంతి చర్చలు జరపనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి అధికారిక పర్యటన నిమిత్తం యూఏఈ చేరుకున్నారు కూడా . భారీ మానవీయ సహాయ కార్యక్రమం నిమిత్తం తాను ఇక్కడికి వచ్చినట్లు జెలెన్స్కీ పేర్కొన్నారు. కాగా మరికొద్ది రోజుల్లో అమెరికా-రష్యా మధ్య సౌదీ అరేబియాలో ఉక్రెయిన్తో యుద్ధం ముగింపునకు శాంతి చర్చలు జరుగుతున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే..**

ఉక్రెయిన్ యుద్ధ అంశంపై అమెరికా, రష్యా అధికారులు సౌదీ అరేబియాలో సమావేశమయ్యారు. మంగళవారం రియాద్ లో జరిగిన సమావేశంలో రష్యా తరఫున విదేశాంగ మంత్రి సెర్గీ లావ్ రోవ్, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విదేశాంగ విధాన సలహాదారు యూరి ఉ షాకోవ్ పాల్గొన్నారు. అమెరికా తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్జ్, డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్ కాఫ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉక్రెయిన్ ను ఆహ్వానించకపోవడం గమనార్హం. దీనిపై యూరప్ ఆందోళన వ్యక్తం చేసింది.

రష్యా-ఉక్రెయిన్ మధ్య మూడేళ్ల క్రితం మొదలైన యుద్ధానికి ముగింపు పడే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనలతో ఇరు దేశాల మధ్య శాంతి చర్చలకు శ్రీకారం చుట్టారు. రష్యా అధ్యక్షుడు పుతిన్తో ఇటీవల ట్రంప్ దాదాపు 90 నిమిషాల పాటు మాట్లాడారు. అనంతరం ఈ శాంతి చర్చలకు పునాది పడింది. సౌదీ అరేబియా వేదికగా ఈ శాంతి చర్చలు ప్రారంభమయ్యాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్లో అమెరికా-రష్యా అధికారులు చర్చలు ప్రారంభించారు. విచిత్రమేంటంటే.. ఈ చర్చల్లో ఉక్రెయిన్ ప్రతినిధి లేకుండానే మొదలయ్యాయి. చర్చల్లో భాగంగా అమెరికా-రష్యా సంబంధాలు మెరుగు పడే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే తమ వెనుక జరిగే ఒప్పందాలను ఉక్రెయిన్ ఎప్పటికీ అంగీకరించబోదని అధ్యక్షుడు జెలెన్ స్కీ వ్యాఖ్యానించారు..' యూరోపియన్ యూనియన్ కూడా ఈ చర్చలలో పాల్గొనలేదు. యూరోపియన్ యూనియన్ నాయకులు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతి చర్చలలో వారు పాల్గొనవలసిన అవసరం గురించి చెప్పారు. న్యాయమైన, శాశ్వత శాంతి కోసం వారి ఉనికి అవసరమని పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య శాశ్వత శాంతికి అమెరికా భద్రతా హామీ అవసరమని బ్రిటీష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత రష్యాను



ఒంటరి చేసే అమెరికా విధానంలో మార్పు వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ సమావేశం ఎంతో ముఖ్యమైంది. రష్యా ఉక్రెయిన్ పై దాడి చేసిన తర్వాత మొదటిసారి అమెరికా ఉక్రెయిన్ ను ఒంటరి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ భేటీలో రెండు దేశాలకు చెందిన ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ సంభాషణ డొనాల్డ్ ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్ మధ్య సమావేశానికి మార్గం సుగమం చేస్తుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ విదేశాంగ విధాన సలహాదారు ఉషాకోవ్ మాట్లాడుతూ.. చర్చలు పూర్తిగా ద్వైపాక్షికమని పేర్కొన్నారు. ఇందులో ఉక్రేనియన్ అధికారులు లేరు. అయితే చర్చలలో ఉక్రెయిన్ ను కూడా చేర్చుతామని డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే రష్యా, అమెరికా చర్చలు జరుపుతున్న విధానం యూరప్, ఉక్రెయిన్ లను ఆందోళనకు గురి చేస్తోంది.

ఇటీవల సౌదీ అరేబియాలో శాంతి చర్చలు జరగనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనికోసం ఇప్పటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కోఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్వాల్ట్జ్ కూడా సౌదీకి పయణమయ్యారు. ఈ సందర్భంగా రియాద్లోని కొందరు అధికారులు- ఈ చర్చలకు వేదిక కావడం సహా మధ్యవర్తిత్వంలోను తమ దేశం కీలకపాత్ర పోషించనుందన్నారు.

### సౌదీకి రష్యా అధికారులు

సౌదీ వేదకగా మంగళవారం జరగనున్న చర్చల్లో రష్యా అధికారులు అమెరికా ప్రతినిధులతో భేటీ అవుతారని క్రెమ్లిన్ సోమవారం ప్రకటించింది. అంతేకాకుండా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీకి ఏర్పాట్లు చేస్తారని తెలిపింది. ఇందుకోసం రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, పుతిన్ విదేశీ వ్యవహారాల సలహాదారు యూరి ఉషొకోవ్ సౌదీ రాజధాని రియాద్కు పయనం కానున్నారని వెల్లడించింది. అమెరికా, రష్యా సంబంధాలను పునరుద్ధరించడం, ఉక్రెయిన్తో సెటిల్మెంట్, ఇరు దేశాల అధ్యక్షుల భేటీకి సంబంధించిన అంశాలు చర్చకు వస్తాయని తెలిపారు.

### ఉద్రిక్తతలకు స్వస్తి

అమెరికా-రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలకాలని వ్లాదిమిర్ పుతిన్, డొనాల్డ్ ట్రంప్ కోరుకుంటున్నా రని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడిరచారు. అమెరికా- రష్యాల మధ్య సంబంధాల పునరుద్ధరణ, ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం తదితర అంశాలపై సౌదీ అరేబియా వేదికగా ఇరు దేశాల నేతలు భేటీ కానున్న నేపథ్యంలో లావ్రోవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్తో డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఫోన్లో మాట్లాడిన విషయాన్ని లావ్రోవ్ గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య క్షీణించిన సంబంధాలపై వారు మాట్లాడారని, వాటి పునరుద్ధరణ కోసం ఇరు దేశాధ్యక్షులు చర్చలు జరిపేందుకు అంగీకరించారని చెప్పారు.

2022లో రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ భారీగా దెబ్బతింది. వందలాది మంది ఉక్రెయిన్ ప్రజలు చనిపోయారు. భారీగా ఆస్తులు ధ్వంసం అయ్యాయి. అయితే జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. ఉక్రెయిన్కు యుద్ధంలో సహకరించారు. దీంతో రష్యాపై కూడా ప్రతీకార దాడులు చేశారు. అయితే ప్రస్తుతం ట్రంప్ అధ్యక్ష పీఠంపై కూర్చున్నాక పరిస్థితులు మారాయి. యుద్ధానికి ముగింపు పలకాలని ఉక్రెయిన్ అధ్యక్షుడికి ట్రంప్ సూచించారు. అలాగే పుతిన్ను కూడా ట్రంప్ ఒప్పించారు. ఇన్నాళ్లకు ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు మొదలయ్యాయి. ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

**- ఎం.వి.ఎస్ సత్య, హైదరాబాద్**



## ఉక్రెయిన్ లేకుండా చర్చలా?

యుద్ధానికి ముగింపు పలికే అంశంపై సౌదీ అరేబియాలో అమెరికా, రష్యా మధ్య జరగనున్న చర్చల్లో తమ దేశం పాల్గొనదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. యూఏఈలో పర్యటిస్తున్న జెలెన్స్కీ ఈ మేరకు మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఉక్రెయిన్ పాల్గొనని చర్చల్లో వచ్చే ఫలితాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. మంగళవారం అమెరికా-రష్యా మధ్య జరగనున్న చర్చలకు తమను ఆహ్వానించలేదని జెలెన్స్కీ తెలిపారు. ఉక్రెయిన్ గైర్హాజరీలో ఆ చర్చల వల్ల ఎలాంటి ఫలితాలు ఉండబోమని అన్నారు. బుధవారం సౌదీ అరేబియాలో పర్యటించనున్నట్లు తెలిపిన జెలెన్స్కీ అమెరికా, రష్యా మధ్య చర్చలకు తన పర్యటనకు మధ్య సంబంధం లేదన్నారు.

## అంగీకరించం



ఉక్రెయిన్ పై రష్యా దాడి జరిగిన మూడేళ్ల అనంతరం సౌదీ అరేబియాలో ఈ సమావేశం జరుగుతోంది. ఈ శాంతి ఒప్పందంలో అమెరికా పాత్ర కీలకం అని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఇటీవల జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత అమెరికా విదేశాంగ శాఖ, రష్యా అధికారుల మధ్య ఈ చర్చలు జరుగుతున్నాయి. ఉక్రెయిన్ పై శాంతి చర్చలు వెంటనే ప్రారంభించాలని ఇరువురు నాయకులు ఫోన్ లో అంగీకరించారు. ఈ క్రమంలోనే ఈ కీలక భేటీ జరుగుతోంది. ఈ సమావేశంలో రష్యా, అమెరికా దేశాల మధ్య సౌదీ మధ్యవర్తి పాత్రను పోషిస్తోంది. ఉక్రెయిన్ ఈ సమావేశంలో పాల్గొనకపోతే ఫలితాన్ని తమ దేశం అంగీకరించదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు.



## 'డేట్ అనుకోలేదు – కానీ కలుస్తాం!'

అంతకుముందు, ఉక్రెయిన్ లేకుండానే ఈ చర్చలు చేపడతున్నారంటూ అమెరికా మిత్రదేశాల నుంచి ఇటీవల వెల్లువెత్తిన అసంతృప్తులపై ట్రంప్ స్పందించారు. యుద్ధాన్ని ముగించే ఏ చర్చల్లోనైనా జెలెన్స్కీ భాగస్వామి అవుతారని వివరణ ఇచ్చారు. అంతేకాకుండా చాలా తొందరలో రష్యా అధినేతతో తాను భేటీ కానున్నట్లు తెలిపారు. ఆయన ఫ్లోరిడాలోని డెటోనా రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ మేరకు వెల్లడించారు. "కచ్చితమైన సమయం అనుకోలేదు–కానీ, తొందర్లోనే జరుగుతుంది" అని పేర్కొన్నారు.

## రోహిత్ సేనకు హర్భజన్ హెచ్చరిక



పాకిస్థాన్ ఆతిథ్యంలో జరిగే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ  కి అంతా సిద్ధమైంది. పాకిస్థాన్లో ఆడేది లేదని టీమ్‌ఇండియా తేల్చి చెప్పడంతో.. ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్కు మార్చిన విషయం తెలిసిందే. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాక్  మ్యాచ్ ఈనెల 23న దుబాయ్ వేదికగా జరగనుంది. దీనిపై రోహిత్ సేనను టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్  హెచ్చరించాడు. పాక్ క్రికెటర్ ఫకర్ జమాన్ ఉద్దేశించి వ్యాఖ్యలు చేశాడు. "భారత్ నుంచి గెలుపును దూరం చేసిన అనుభవం ఫకర్కు ఉంది. అతడితో జాగ్రత్త.. మన విజయావకాశాలను దెబ్బతీయొచ్చు" అని తన యూట్యూబ్ ఛానల్ వేదికగా వెల్లడించాడు. వన్డేల్లో భారత్పై ఫకర్కు మంచి రికార్డు ఉంది. టీమ్‌ఇండియాపై ఆడిన ఆరు మ్యాచుల్లో 46.80 సగటుతో 234 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ 82.39గా ఉంది. ఇదిలా ఉంటే.. ఈనెల 23న దుబాయ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ గురించి పలువురు మాజీలు తమ అంచనాలు ఇప్పటికే వెల్లడిస్తున్నారు. దాయాదుల మధ్య జరిగే పోరులో గొప్ప ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరో ఇటీవల టీమ్‌ఇండియా మాజీ ఆల్రౌండర్ యువరాజ్సింగ్ , పాక్ మాజీ కెప్టెన్లు ఇంజమామ్ , షాహిద్ అఫ్రిదీ  అంచనా వేశారు. మ్యాచ్ విజయంలో కీలకంగా ఏ ఆటగాళ్లు మారుతారన్న ప్రశ్నకు.. టీమ్‌ఇండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య పేరును యువరాజ్ చెప్పాడు. రిజ్వాన్ పేరును అఫ్రిదీ పేర్కొనగా.. ఇంజమామ్.. ఫకర్ జమాన్ పేరు సూచించిన సంగతి తెలిసిందే.

# నేటి నుంచి 2025 ఛాంపియన్స్ ట్రోఫీ



## మినీ వన్డే వరల్డ్ కప్‌లో 8జట్లు, 15 మ్యాచ్‌లు

2025 ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 8 జట్లు పోటీపడతాయి. ఈ హైబ్రిడ్ ఫార్మాట్ టోర్నమెంట్లో ఎక్కువ మ్యాచ్లు పాకిస్తాన్లో జరుగుతాయి. దుబాయ్లోని అంతర్జాతీయ స్టేడియం భారత జట్టు మ్యాచ్లకు ఆతిథ్యం ఇవ్వనుంది.

ఈ టోర్నమెంట్ ఫార్మాట్ గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19) ప్రారంభం కానుంది. ప్రత్యేకత ఏమిటంటే 8 జట్ల మధ్య జరిగే ఈ పోరు వన్డే ఫార్మాట్లో జరుగుతోంది. అందుకే, ఈ టోర్నమెంట్ను మినీ వరల్డ్ కప్ అని పిలుస్తారు. ఇక్కడ 8 జట్లు కనిపించినప్పటికీ, మొత్తం టోర్నమెంట్లో 15 మ్యాచ్లు మాత్రమే జరగనున్నాయి.

**8 జట్లు 2 గ్రూప్లు..**ఛాంపియన్స్ ట్రోఫీలో పోటీపడే 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. మొదటి రౌండ్ గ్రూపులుగా ఆడతారు. అంటే ప్రతి గ్రూపులోని జట్లు ఒకదానితో ఒకటి పోటీ పడతాయి.

**టోర్నమెంట్ ఫార్మాట్..** గ్రూపులలోని జట్లు ఛాంపియన్స్ ట్రోఫీ  మొదటి రౌండ్లో తలపడతాయి. గ్రూప్ ఏలో ఉన్న భారత జట్టు పాకిస్తాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. దీని ప్రకారం, ప్రతి జట్టు లీగ్ దశలో మొత్తం 3 మ్యాచ్లు ఆడుతుంది.

**సెమీ-ఫైనల్..** ఇక్కడ రెండు గ్రూపులకు వేర్వేరు స్కోర్కార్డులు ఉంటాయి. గ్రూప్-ఏ, గ్రూప్-బి పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్కు చేరుకుంటాయి. దీని అర్థం నాలుగు జట్లు లీగ్ దశ నుంచి నిష్క్రమిస్తాయి. నాలుగు జట్లు తదుపరి దశకు చేరుకుంటాయి. తమ తమ గ్రూపుల నుంచి అర్హత సాధించిన జట్లు సెమీ-ఫైనల్స్లో ఒకదానితో ఒకటి పోటీపడతాయి. దీని అర్థం లీగ్ దశలో తలపడిన జట్లు సెమీఫైనల్స్లో మళ్లీ తలపడవు.

**ఫైనల్ మ్యాచ్..**ఈ టోర్నమెంట్ చివరి మ్యాచ్ మార్చి 9న జరుగుతుంది. మొదటి, రెండవ సెమీఫైనల్స్ గెలిచిన జట్లు ఫైనల్కు చేరుకుంటాయి. దీని ప్రకారం, ఈ సంవత్సరం ఛాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలో 12 మ్యాచ్లు, నాకౌట్ దశలో మూడు మ్యాచ్లు ఉంటాయి.

## పింక్ క్యాప్‌తో రోహిత్, జడేజా కు గ్రీన్ క్యాప్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బుధవారం  ఫిబ్రవరి 19న  ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి పాకిస్తాన్, దుబాయ్ లు వేదికలుగా ఉన్నాయి. భారత్ తన మ్యాచ్ లను అన్నింటినీ దుబాయ్ లో ఆడనుంది. టోర్నీ ప్రారంభం నేపథ్యంలో భారత ఆటగాళ్ళు టోర్నమెంట్ కోసం ఫోటో షూట్‌లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో, భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా పింక్ క్యాప్స్ ధరించి, రవీంద్ర జడేజా గ్రీన్ క్యాప్ ధరించి ఫోటోలకు పోజులిచ్చారు. టీమిండియా ప్లేయర్లు సాధారణంగా నీలిరంగు క్యాప్‌ను ధరిస్తారు. అయితే, దానికి  బదులుగా పింక్, గ్రీన్ క్యాప్స్ ధరించిన ఆటగాళ్ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. భారత ఆటగాళ్ళు వేర్వేరు రంగుల క్యాప్స్ ఎందుకు ధరించారనేది ప్రధాన చర్చనీయాంశంగా మారింది. దీనికి సమాధానం చాలా సింపుల్. ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఐసీసీ వన్డే, టీ20 జట్లలో చోటు సంపాదించారు. ఐసీసీ టీ20 జట్టులో ఉన్నవారికి పింక్ క్యాప్, టెస్ట్ జట్టులో ఉన్నవారికి గ్రీన్ క్యాప్, వన్డే జట్టులో ఉన్నవారికి బ్లూ క్యాప్‌ను ఐసీసీ బహుమతిగా అందిస్తుంది.

రోహిత్, హార్దిక్ 2024 ఐసీసీ టీ20 జట్టులో సభ్యులుగా ఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా కూడా టీ20 జట్టులో ఉన్న మూడో భారత ఆటగాడు. ఐసీసీ టీ20 జట్టులో భాగమైనందుకు వీరికి పింక్ క్యాప్ బహుమతిగా లభించింది. జస్ప్రీత్ బుమ్రా టోర్నమెంట్‌కు రాలేదు కాబట్టి ఆయనకు క్యాప్ అందలేదు. రవీంద్ర జడేజా 2024 ఐసీసీ టెస్ట్ జట్టులో సభ్యుడు కాబట్టి గ్రీన్ క్యాప్ ధరించారు. జస్ప్రీత్ బుమ్రా, యశస్వి జైస్వాల్ కూడా టెస్ట్ జట్టులో ఉన్నప్పటికీ, ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో లేనందున వారికి క్యాప్ అందలేదు. ఐసీసీ గత సంవత్సరం ఉత్తమ టీ20 ఆటగాడిగా ఎంపికైన భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఐసీసీ ట్రోఫీ అందుకున్నారు. వన్డే జట్టులో ఒక్క భారత ఆటగాడు కూడా లేనందున ఎవరికీ బ్లూ క్యాప్ రాలేదు.గత సంవత్సరం ఐసీసీ %ు%20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైన భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఉత్తమ %ు%20 ఆటగాడిగా %×జజ% ట్రోఫీని అందుకున్నాడు. %ాణ×% జట్టులో భారతీయ ఆటగాడు లేకపోవడంతో, భారత ఆటగాళ్లెవరికీ బ్లూ క్యాప్ లభించలేదు.

**ఐసీసీ పురుషుల టీ20 జట్టు ఆఫ్ ది ఇయర్ 2024 :** రోహిత్ శర్మ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్, బాబర్ అజామ్, నికోలస్ పూరన్, సికందర్ రజా, హార్దిక్ పాండ్యా, రషీద్ ఖాన్, వనిందు హసరంగా, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్.

## కరాచీ స్టేడియంలో త్రివర్ణ పతాకం మిస్



మినీ ప్రపంచ కప్పుగా భావించే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ రేపట్నుంచే ఆరంభమవుతోంది. ఈ ట్రోఫీలో పాల్గొనే అన్ని దేశాల జాతీయ జెండాలను ఉంచడం ఆనవాయతీ. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తన కపట బుద్ధి ప్రదర్శించింది. వారు తమ స్టేడియంలో భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఉంచలేదు, దీని దుమారం చెలరేగింది.కరాచీలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తొలి మ్యాచ్ ఫిబ్రవరి 19న న్యూజిలాండ్, ఆతిథ్య పాకిస్తాన్ మధ్య జరగనుంది. దానికి ముందే ఒక వీడియో సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. ఈ పెద్ద టోర్నమెంట్లో పాల్గొనే అన్ని జట్ల జెండాలు స్టేడియంలో ఉన్నాయి కానీ భారతదేశ త్రివర్ణ పతాకం అందులో కనిపించలేదు. దాంతో భారతీయ అభిమానులతో పాటు అందరూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డును విమర్శించడం ప్రారంభించారు. దీంతో వివాదం మొదలైంది. దీనిపై %ాజదీ% తన మౌనాన్ని వీడింది. అలా చేయడం వెనక ఉన్న కారణాన్ని వివరించింది.

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధికారి న్యూస్ ఏజెన్సీ  మాట్లాడుతూ, "టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం పాకిస్తాన్కు రావడం లేదని మీ అందరికీ తెలుసు. కరాచీలోని అంతర్జాతీయ స్టేడియంలో పాకిస్తాన్కు వస్తున్న జట్ల జెండాలు మాత్రమే ప్రదర్శించాం. కరాచీలోనే కాదు..  గద్దాఫీ స్టేడియం, రావల్పిండి అంతర్జాతీయ స్టేడియంలో కూడా భారత జెండా ఎగురవేయం" అని తెలిపారు.

**బంగ్లాదేశ్తో జెండా కూడా..** భారత్తో పాటు స్టేడియంలో బంగ్లాదేశ్ జెండా కూడా లేదు. దీనికి సమాధానమిస్తూ, "టీం ఇండియా తన మ్యాచ్లను దుబాయ్లో ఆడనుంది. బంగ్లాదేశ్ జట్టు ఇంకా పాకిస్తాన్కు రాలేదు, కాబట్టి వారి జెండా కూడా ఉంచలేదు. ఇక్కడికి చేరుకున్న దేశాల జెండాలే ప్రదర్శించాం" అన్నారు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో 2సార్లు తలపడనున్న భారత్, పాక్

ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నమెంట్ మార్చి 9 వరకు జరుగుతుంది. 8 జట్ల మధ్య జరిగే ఈ పోరులో తొలి మ్యాచ్లో పాకిస్తాన్, న్యూజిలాండ్ తలపడతాయి. ఫిబ్రవరి 23న భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది.  ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీకి వేదిక సిద్ధమైంది. 8 జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్  ఫిబ్రవరి 19 ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్లో పాకిస్తాన్, న్యూజిలాండ్ తలపడనుండగా, టీం ఇండియా ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్తో తలపడటంతో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.  ఈసారి భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్లో ఉండటంతో తొలి రౌండ్లో తలపడనున్నాయి. దీని ప్రకారం, ఫిబ్రవరి 23న జరిగే మ్యాచ్లో చిరకాల ప్రత్యర్థులు ఢీకొంటారు. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ తర్వాత, భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ తలపడవచ్చు.

**భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ ఎలా తలపడతాయి?**

ఈ సంవత్సరం ఛాంపియన్స్ ట్రోఫీ రౌండ్ రాబిన్ ఫార్మాట్లో జరుగుతుంది. దీని ప్రకారం, గ్రూపుల్లోని జట్లు మొదటి రౌండ్లో ఒకదానితో ఒకటి పోటీపడతాయి.

గ్రూప్ ఎలో ఉన్న భారత్ పాకిస్తాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది.

గ్రూప్ బిలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు చెరో మూడు మ్యాచ్లు ఆడతాయి.

రెండు గ్రూపులకు వేర్వేరు స్థానాలు ఉంటాయి. ఈ స్థానాల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్స్కు చేరుకుంటాయి.

గ్రూప్ ఏ నుంచి భారత్, పాకిస్తాన్ సెమీ-ఫైనల్కు చేరుకుంటాయి. అక్కడ సెమీ-ఫైనల్స్లో గ్రూప్ బీ నుంచి అర్హత సాధించిన జట్లతో తలపడతాయి. అందువల్ల, సెమీ-ఫైనల్స్లో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడే ఛాన్స్ లేదు.

అయితే, భారత్ వర్సెస్ పాకిస్తాన్ సెమీ-ఫైనల్స్ గెలిచి ఫైనల్లోకి ప్రవేశిస్తే, ఫైనల్ మ్యాచ్లో ఇరుజట్లు తలపడే ఛాన్స్ ఉంది.

కానీ, అంతకంటే ముందు, భారత్, పాకిస్తాన్ జట్లు లీగ్ దశ పాయింట్ల పట్టికలో టాప్-2లో కనిపించాల్సి ఉంటుంది. ఆ సెమీ-ఫైనల్కు అర్హత సాధించి, అక్కడ గెలిచి, ఫైనల్కు చేరుకోవాలి. అప్పుడే క్రికెట్ ప్రేమికులకు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే రెండు మ్యాచ్లను చూసే అవకాశం లభిస్తుంది.



**ఛాంపియన్స్ ట్రోఫీకి ఇండో-పాక్ జట్లు..**

**భారత జట్టు:** రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్. షమీ, అర్ష్దీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి.

**పాకిస్తాన్ జట్టు:** మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్), బాబర్ అజామ్, ఫఖర్ జమాన్, కమ్రాన్ గులాం, సౌద్ షకీల్, తయ్యబ్ తాహిర్, ఫహీమ్ అష్రఫ్, ఖుష్దిల్ షా, సల్మాన్ అలీ ఆఘా, ఉస్మాన్ ఖాన్, అబ్రార్ అహ్మద్, హారిస్ రౌఫ్, మహ్మద్ హస్నైన్, నసీమ్ షా, షహీన్ షా అఫ్రిది.

# ఐసీసీ టోర్నమెంట్లలో పరుగుల వరద పారించే టాప్-5 బ్యాటర్లు

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బుధవారం నుంచి ప్రారంభం కానుంది. మినీ వరల్డ్ కప్ గా గుర్తింపు పొందిన ఈ మెగా టోర్నీలు సత్తా చాటడానికి 8 జట్లు సిద్ధంగా ఉన్నాయి. పాకిస్తాన్లో జరిగే ఈ టోర్నీలో ఆటగాళ్ల ప్రదర్శనలపై ఊహాగానాలు మొదలుపెట్టారు.  హైబ్రిడ్ మోడల్లో భారత్ తన మ్యాచ్లన్నీ దుబాయ్లో ఆడుతుంది. చాలా మంది బ్యాటర్లు మంచి ఫామ్లో ఉన్నారు. కానీ ఐసీసీ టోర్నమెంట్లలో వీళ్ళ ఫామ్, కన్సిస్టెన్సీ చూస్తే, ఈ టోర్నీలో పరుగుల వరద పారించే కొంత ప్లేయర్లు ఉన్నారు. బ్యాటింగ్కి అనుకూలం ఉంటే పాకిస్తాన్, దుబాయ్ పిచ్లపై ఐసీసీ టోర్నీ జరుగుతోంది. మరీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పరుగుల వరద పారించే లిస్టులో ఉన్న టాప్-5 ప్లేయర్ల వివరాలు మీకోసం.



**1. విరాట్ కోహ్లీ**  ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కోహ్లీ ఫామ్లోకి వచ్చాడు. ఇంగ్లాండ్తో జరిగిన మూడో వన్డేలో 55 బంతుల్లో 52 పరుగులు చేశాడు. గత ఏడాదిగా కోహ్లీ ఫామ్ కోల్పోయాడు. అప్పటి నుంచి పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. అయితే, ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో ఫామ్లోకి రావడం టీమిండియాకు గుడ్ న్యూస్. ఐసీసీ టోర్నమెంట్లలో కోహ్లీ భారత్ కు కీలకమైన ఇన్నింగ్స్ లను ఆడాడు. వన్డే ప్రపంచకప్ 2023లో అత్యధిక పరుగులు (765) చేసింది కోహ్లీనే. వన్డేల్లో కోహ్లీ సగటు 55గా ఉంది. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా కోహ్లీ పరుగుల వరద పారిస్తాడని భావిస్తున్నారు.

**2. మహమ్మద్ రిజ్వాన్ :** ప్రస్తుతం మంచి ఫామ్ లో పాకిస్తాన్ క్రికెటర్ రిజ్వాన్  ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పరుగుల వరద పారిస్తాడని అంచనా. పాకిస్తాన్ తన రెండు గ్రూప్ మ్యాచ్లు (న్యూజిలాండ్, బంగ్లాదేశ్తో) స్వదేశంలో ఆడనుంది. ఇక భారత్తో జరిగే మ్యాచ్ దుబాయ్లో ఆడుతుంది. సెమీస్కి అర్హత సాధిస్తే, పాకిస్తాన్ లాహోర్లో ఆడుతుంది. రిజ్వాన్ చాలా కన్సిస్టెంట్ బ్యాటర్. ఇటీవలి ట్రై సిరీస్లో మూడు మ్యాచ్లో 85.50 సగటుతో 171 పరుగులు చేయగా, అందులో ఒక సెంచరీ చేశాడు. గత ఏడాది నుంచి 12 మ్యాచ్లో 62.14 సగటుతో 432 పరుగులు, ఒక సెంచరీ చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రిజ్వాన్ పాకిస్తాన్ బ్యాటింగ్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తాడని భావిస్తున్నారు.



**3. ట్రావిస్ హెడ్ :** దూకుడైన బ్యాటింగ్ తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బ్యాటర్ ట్రావిస్ హెడ్. శ్రీలంకతో రెండో వన్డేలో హెడ్ కేవలం 18 పరుగులు చేశాడు. కానీ అతను ఆస్ట్రేలియాకి కీలక ఆటగాడు. ఐసీసీ టోర్నమెంట్లలో హెడ్ ఆస్ట్రేలియాకి ఎన్నో గొప్ప ఇన్నింగ్స్ లను ఆడాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో, టీ20 ప్రపంచకప్ 2024లో ఆస్ట్రేలియా తరపున అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా ఉన్న హెడ్.. ఛాంపియన్స్ ట్రోఫీ పరుతుల సునామీ రేపుతాడని భావిస్తున్నారు.



**4. కేన్ విలియమ్సన్ :** ఏడాది తర్వాత ఇటీవలి ట్రై సిరీస్తో కేన్ విలియమ్సన్ వన్డేలకి తిరిగి వచ్చాడు. మూడు మ్యాచ్లో 112.50 సగటుతో 225 పరుగులు చేయగా, ఇందరలో ఒక సెంచరీ, ఒక అర్ధసెంచరీ చేశాడు. దక్షిణాఫ్రికాతో మ్యాచ్లో 113 బంతుల్లో 133 పరుగులు చేసి న్యూజిలాండ్ని గెలిపించాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు విలియమ్సన్ ఫామ్లోకి రావడం న్యూజిలాండ్కి సూపర్ గుడ్ న్యూస్. ఐసీసీ టోర్నమెంట్లలో విలియమ్సన్ ఎప్పుడూ రాణిస్తాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా విలియమ్సన్ పరుగుల వరద పారిస్తాడని అంచనా.



**5. హెన్రిచ్ క్లాసెన్ :** సౌతాఫ్రికా స్టార్ క్రికెటర్ హెన్రిచ్ క్లాస్ తనదైన ఆటతో క్రికెట్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో క్లాసెన్ అత్యధిక పరుగులు చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇటీవలి ట్రై సిరీస్లో ఒక మ్యాచ్ ఆడి 87 పరుగులు చేశాడు. గత ఏడాది నుంచి 4 వన్డేల్లో 87.75 సగటుతో 351 పరుగులు చేయగా, మూడు అర్ధసెంచరీలు చేశాడు. వన్డేల్లో క్లాసెన్ చాలా కన్సిస్టెంట్ ప్లేయర్.. ఛాంపియన్స్ ట్రోఫీలో దక్షిణాఫ్రికా మిడిలార్డర్ని క్లాసెన్ నడిపిస్తాడని అంచనా. వన్డే ప్రపంచకప్ 2023లో 41.44 సగటుతో 300 పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో క్లాసెన్ సునామీ ఇన్నింగ్స్ లు ఆడతాడనే అంచనాలున్న టాప్ క్లాస్ ప్లేయర్.



# వాస్తవికంగా ఏఐ టెక్నాలజీ

ప్రస్తుతం సోషల్ మీడియా ఏ రేంజ్‌లో మారిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వల్ల క్రియేటివ్ వీడియోలు విపరీతంగా పెరిగాయి. సెలబ్రిటీల లుక్స్ మార్చడం, పాత సినిమాలను నయా తరహాలో రీ క్రియేట్ చేయడం, ఫన్నీ ఎడిట్స్ చేయడం రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా 'స్పిరిట్' సినిమా మీద ఓ ఏఐ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సినిమా లవర్స్‌కి మంచి ఎంటర్టైన్‌మెంట్ అందిస్తోంది. సందీప్ రెడ్డి



వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న 'స్పిరిట్' మూవీ గురించి తెలిసిందే. ఇందులో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించబోతున్నాడు. ప్రాజెక్ట్ అధికారికంగా అనౌన్స్ అయినప్పటి నుంచే ఇందులో విలన్ ఎవరు? అనే చర్చ నడుస్తూనే ఉంది. అయితే కొంతమంది అభిమానులు కొరియన్ నటుడు డాన్ లీ (డాంగ్ సియోక్) అయితే బాగుంటుందని అప్పటినుంచి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు వారి ఊహకు ఏఐ టచ్ ఇవ్వడంతో అందరికీ నవ్వులు పుట్టిస్తోంది. ఈ వైరల్ వీడియోలో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్‌కి కథ చెబుతున్నట్లు చూపించారు. తరువాత యాక్షన్ మోడ్‌లోకి వెళ్లి, పోలీస్ గెటప్‌లో ప్రభాస్‌ను శత్రువులతో తలపడేలా సీన్ కట్ చేశారు. అంతలో డాన్ లీ విలన్ ఎంట్రీ. ఇద్దరి మధ్య చిన్న ఫైట్ సీక్వెన్స్‌లను కలిపి ఏఐ టెక్నాలజీతో వాస్తవికంగా తీర్చిదిద్దారు. అయితే ఇదే ఫన్నీగా మారిపోయింది. కట్ చేస్తే.. షూటింగ్ పూర్తయిన తర్వాత ప్రభాస్ ఇంట్లో ఫుడ్ సీన్. షూటింగ్ లోభాలు తిన్న డాన్ లీ, ప్రభాస్ ఇంట్లో అతిథిగా వచ్చి రుచికరమైన భోజనాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు చూపించారు. ప్రభాస్ సినిమాల షూటింగ్‌కి ప్రత్యేకంగా ఫుడ్ స్పెషల్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంటుంది కాబట్టి, ఇదీ సహజంగా కనెక్ట్ అయ్యేలా ఉంది. డాన్ లీ భీకరమైన విలన్ అయినా ఫుడ్ ముందు మాత్రం పూర్తిగా ఓడిపోయినట్లు వీడియో కట్ చేయడం మెయిన్ హైలైట్.

# ఖైదీ2లో విశ్వనటుడు

ఖైదీ 2 పనులు దర్శకుడు వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. లోకేష్ కూలీ షూటింగ్ నుంచి రిలీవ్ అవ్వగానే? పూర్తి స్థాయిలో ఖైదీ2 వర్క్‌లో బిజీ అవుతారు. అయితే ఈలోగా బ్యాకెండ్‌లో పూర్తి చేయాల్సిన పనులన్నింటిని అతడి టీమ్ ముగిస్తుంది. దీనిలో భాగంగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే సినిమాలో రోలెక్స్ పాత్రలో యధావిధిగా సూర్య కంటున్యూ అవుతాడనే ప్రచారంలో ఉంది. తాజాగా ఖైదీ2లోకి విశ్వనటుడు కమల్ హాసన్ కూడా ఎంట్రీ ఇస్తున్నట్లు సమాచారం. ఇందులో కమల్



హాసన్ ఓ గెస్ట్ రోల్ పోషిస్తున్నారుట. ఈ సినిమా క్లైమాక్స్‌లో విక్రమ్ 2కి లీడ్ ఇచ్చేలా కమల్ హాసన్ పాత్ర ఉంటుందని అంటున్నారు. దానికి సంబంధించి తలపతి విజయ్ తో వాయిస్ ఓవర్ ఇప్పించాలని లోకేష్ ప్లాన్ చేస్తున్నాడుట. ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ యూనివర్స్ నుంచి వస్తోన్న చిత్రమిది. ఖైదీ 2కి ఎలా లింక్ అయ్యాయి? అన్నది లోకేష్ చూపించనున్నాడుట. దీనిలో భాగంగానే రోలెక్స్ రోల్ ఎంటర్ అయింది. విక్రమ్ ని కూడా అందుకే తెరపైకి తెస్తున్నారు. ఇంకా సినిమాలో చాలా పాత్రలు ఎంటర్ అయ్యే అవకాశం ఉంది. వాటితో పాటు కొత్త పాత్రలు అదనంగా కలుస్తాయి. అందతా స్క్రిప్ట్ ని బట్టి ఉంటుంది.

# హిట్3లో అడవిశేష్

నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా హిట్ ది థర్డ్ కేస్. శైలేష్ కొలను దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను నాని తన సొంత బ్యానర్ అయిన వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ పై నిర్మిస్తున్న విషయం తెలిసిందే. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా మే 1 న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గా ఆడియన్స్ నుంచి మంచి ఆదరణ పొందిన హిట్ ఫ్రాంచైజ్ సిరీస్ నుంచి ఎప్పుడెప్పుడు మూడో భాగం రిలీజవుతుందా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న హిట్3పై అందరికీ భారీ అంచనాలే ఉన్నాయి. దీంతో హిట్3 ను నాని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. హిట్ ది ఫస్ట్ కేస్ లో విశ్వక్ సేన్ హీరోగా కనిపించగా, హిట్ ది సెకండ్ కేస్ లో అడివి శేష్ హీరోగా కనిపించాడు. ఇప్పుడు హిట్ ది థర్డ్ కేస్ లో నాని నటిస్తున్నాడు. హిట్3లో నాని అర్జున్ సర్కార్ గా చాలా పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించనున్నట్లు హిట్2 క్లైమాక్స్ లోనే క్లారిటీ ఇచ్చారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ దాదాపు క్లైమాక్స్ దశకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం, హిట్3లో అడివి శేష్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తోంది. అడివి శేష్ కోసం హిట్3 లో డైరెక్టర్ శైలేష్ చాలా బలమైన పాత్ర రాశాడని, ఆ పాత్ర కనిపించినప్పుడు ఆడియన్స్ తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు హిట్3పై అంచనాలు ఇంకాస్త పెరిగాయి. సరిపోదా శనివారం సినిమాతో సక్సెస్ అందుకున్న నాని, ఇప్పుడు హిట్3 సినిమాను చేస్తూనే మరోవైపు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమాను చేస్తున్నాడు.

# వాయు వేగంతో మెగా ప్రాజెక్ట్



మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనీల్ రావిపూడి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. వేసవిలో సినిమా మొదలవుతుందని ఇప్పటికే చిరంజీవి ప్రకటించారు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. ఈ నేపథ్యంలో అనీల్ ప్రీ ప్రొడక్షన్ పనులు మరింత వేగవంతం చేసాడు. చిరంజీవి విశ్వంభర షూటింగ్ కూడా క్లైమాక్స్‌కి రావడంతో? వీలైనంత త్వరగా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలని అనీల్ రేయింబవళ్లు ఇదే ప్రాజెక్ట్ పై పని చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. భీమ్స్ నాలుగు పాటలకు సంబంధించి కంపోజింగ్ కూడా పూర్తి చేసాడని సమాచారం. అటు నటీనటుల ఎంపిక పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి. ఇది పూర్తిగా కామెడీ ఎంటర్‌టైనర్ అని చిరంజీవి లీక్ ఇచ్చేసారు. మెగాస్టార్ కూడా కామెడీ జనాల్లో సినిమాలు చేసి చాలా కాలమవుతుంది. దీంతో ఆయా పాత్రలకు ...చిరంజీవి టైమింగ్ ని మ్యాచ్ చేసే నటీనటుల్ని ఎంపిక చేస్తున్నారు. అనీల్ సినిమా అంటే బడ్జెట్‌లోనే ఉంటుంది. ఓవర్ ది బడ్జెట్ ఎప్పుడూ ఉండదు. తక్కువ పెట్టు బడితో ఎక్కువ లాభాలు తెచ్చే కథలే అనీల్ సక్సెస్ అన్నది తెలిసిందే. తాజాగా మెగాస్టార్ ప్రాజెక్ట్ విషయంలోనే అనీల్ అదే స్ట్రాటజీతో ముందుకెళ్తున్నారుట. ప్రీ ప్రొడక్షన్ పనుల కోసం అనవసం˘మైన, అదనపు ఖర్చులు లేకుండా పిన్ టూ పిన్ జాగ్రత్త పడుతున్నాడుట. నిర్మాత పెట్టే ప్రతీ రూపాయికి అనీల్ జవాబు దారీ తనంతో ఎంతో జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

# గ్లోబల్‌స్టార్ కోసం సుకుమార్

లెక్కలమాస్టర్ లెక్కే వేరు. ఆయన ఏది చేసినా ఒక లెక్క ప్రకారమే చేస్తారు. ఇంతకీ ఏమిటా లెక్క అంటే... సుకుమార్‌కు ఓ స్పెషాలిటీ ఉంది. తన సినిమాల్లో హీరో పక్కన ఒక్క హీరోయిన్నే చూపిస్తాడు. ఇంకా చెప్పాలంటే ఇద్దరు హీరోలకు ఒక్క హీరోయిన్నే తీసుకుంటాడు. అంతేకాదు, తాను ఇప్పటివరకు చేసిన ఏ సినిమాలోనూ సుకుమార్ ఆల్రెడీ వర్క్ చేసిన హీరోయిన్ తో మళ్లీ వర్క్ చేయలేదు. పుష్ప సినిమా విషయం వేరు. ఎందుకంటే పుష్ప కథను ముందుగా ఒకే సినిమాగా రిలీజ్ చేద్దామనుకున్నారు కానీ నిడివి ఎక్కువ అవడంతో పుష్ప2 కూడా చేయాల్సి వచ్చిందని సుకుమార్ ఆల్రెడీ చెప్పాడు. కాబట్టి పుష్ప1, పుష్ప2లో రష్మిక నటించింది కదా అనే అవకాశం లేదిక్కడ. అది






మొత్తం ఒకే కథ కాబట్టి ఆ కథలో రష్మికనే కనిపించింది. అల్లు అర్జున్ తో కలిసి పుష్ప2 తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్న సుకుమార్, ఆ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించాడు. పుష్ప2తో సుకుమార్ రేంజ్ ఇంటర్నేషనల్ లెవెల్‌లోకి వెళ్లింది. పుష్ప2 తర్వాత సుకుమార్ తన తర్వాతి సినిమాను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో చేయనున్నాడనే విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ మూవీ కోసం సుకుమార్ ఇప్పటివరకు తాను పాటిస్తున్న హీరోయిన్ సెంటిమెంట్‌ను పక్కనపెట్టబోతున్నాడని తెలుస్తోంది. రామ్‌చరణ్‌తో సుకుమార్ చేయబోయే పాన్ ఇండియా మూవీ కోసం హీరోయిన్‌గా పుష్ప హీరోయిన్ అయిన రష్మిక మందన్నాని తీసుకోవాలని సుకుమార్ ఆలోచిస్తున్నాడట. ఆయనకు హీరోయిన్ ను రిపీట్ చేయడం ఇష్టం లేకపోయినా పుష్ప1, పుష్ప2లో రష్మిక నటనకు ఫిదా అయిన సుకుమార్, రామ్ చరణ్ కోసం తన సెంటిమెంట్ ను పక్కనపెట్టి మరీ రష్మికను తీసుకోవాలనుకుంటున్నాడట. దానికి తోడు రష్మికకు కూడా ఎలాగూ నేషనల్ వైడ్‌గా మంచి గుర్తింపు ఉంది కాబట్టి ఆమె ఈ సినిమాలో నటిస్తే సినిమాకు కూడా ప్లస్ అవుతుంది.

# రిలీజ్‌కు సిద్ధమవుతున్న "దీక్ష"

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్ గా ఆక్స ఖాన్, తులసి, అనూష,ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడి అయింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక



వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్ ను ఇతివృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్‌తో పాటు మైథలాజికల్‌ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. హీరో శ్రీహరిని గుర్తుచేసేలా కిరణ్ నటన ఉంటుంది. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు.



# బ్లాక్‌లో బాలన్

భూల్ భూలైయా 3లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించిన బాలన్, ఈసారి కూడా పెద్ద తెరపై వైవిధ్యమైన పాత్రతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది బాలన్ కి కెరీర్ పరంగా చాలా కీలకమైన సమయం. వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తోంది. అదే సమయంలో బాలన్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ బ్యూటీ తదుపరి ఏ సినిమాలో నటిస్తోంది అనేది అటుంచితే, ఇప్పటికి ఘాటైన ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్‌లో తన బోల్డ్ ఇమేజ్‌ని కాపాడుకుంటోంది. తాజాగా విద్యా బాలన్ తన టోన్డ్ బాడీ అందాలను ఆవిష్కరిస్తూ గుబులు రేపుతోంది. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారుతోంది. కాంజీవరం చీరలో లేదా బ్రీజీ లినెన్ చీరలో కనిపించినా బాలన్ కి అవి వందశాతం యాప్ట్. కానీ అందుకు భిన్నంగా పూర్తి మోడ్రన్ దుస్తుల్లోను బాలన్ అంతే అందంగా కనిపిస్తుంది. ఈ బ్యూటీ మోడ్రన్ అటైర్ కి అంతే బాగా సూటబుల్. విద్యా బాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఎత్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ షోబితం బెంగళూరు స్టోర్ ఇటీవల ప్రారంభమైంది. అక్కడ అభిమానులు చీరలు ధరించి కనిపించారు. బనారసి సిల్క్ చీర ధరించి, తన అమ్మమ్మ తన మొదటి చీరను బహుమతిగా ఇచ్చిన జ్ఞాపకాలను, ముంబైలోని చెంబూర్‌లో పెరిగిన జ్ఞాపకాలను బాలన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది. మీ సినిమాల విషయానికి వస్తే, లుక్ పరంగా తీసుకునే జాగ్రత్తలు ఎలా ఉంటాయి? అని తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించగా బాలన్ సమాధానం ఆలోచింపజేసింది. నేను ఒక పాత్రపై పని చేస్తున్నప్పుడు, ఆ పాత్ర ఏమి ధరిస్తుందో నిర్దేశిస్తుంది. నాకు కచ్చితంగా ఒక దృక్కోణం ఉంటుంది. ప్రతి సినిమాలో నేను వేరే పాత్రను పోషిస్తున్నప్పటికీ, నా వ్యక్తిత్వానికి సరిపోని వస్తువులను నేను ధరించలేను.



# రొమాంటిక్ ప్రొడ్యూసర్‌తో సాయిపల్లవి

లేడీ పవర్‌స్టార్ అంటే చాలు టాలీవుడ్‌లో ఓ క్రేజ్ ఉంది. ఇంతకీ ఎవరో తెలుసుకదా..హైబ్రిడ్ పిల్ల ఒక్కటే పీస్ సాయిపల్లవి. ఇక ఈమెను ఒక కథ చెప్పి దాంట్లో నటించడానికి ఒప్పించాలంటే దర్శకులకు తల ప్రాణం తోకకి వస్తది అంటారు కదా అలా ఉంటది. ఆమెకు చాలా రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. అంత తేలికగా ఒప్పుకోదు. అలాగే పాత్రల విషయంలో కూడా ఆచి తూచి అడుగుతు వేస్తది. రెమ్యూనరేషన్ ఎంత ఆఫర్ చేసినా సరే తాను అనుక్నున గీత మాత్రం దాటదు. ఆమె నుంచి ఓ కథ విన్నాక యస్ అనే పదం రావాలంటే చాలా కష్టపడాలి. మరి అలాంటిది ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో నితీష్ తివారితో కలిసి ఓ చిత్రం చేయబోతుంది. అందులో ఆమె సీత పాత్రని పోషిస్తుంది. ఇక దీంతో ప్రస్తుతం బాలీవుడ్‌లోని బడా నిర్మాతల కళ్ళన్నీ సాయిపల్లవిపైనే పడ్డాయి. ఆమెకోసం నిర్మాతలు క్యూ కడుతున్నారనుకోండి. ఉదాహరణకు కరణ్‌జొహార్ ప్రస్తుతం ఆమెతో సినిమా తీయాలనుకుంటున్నారు. ధర్మ ప్రొడక్షన్స్‌లో ఆమెకు ఆఫర్ ఇద్దామని చూస్తున్నారు. మరి ఇది ఆయ్యే పనేనా అంటే కాస్త కష్టమే అని చెప్పాలి. ఎందుకంటారా... కరణ్ టేస్టేమో కాస్త రొమాంటిక్‌గా ఉంటుంది. ఆయన తీసే చిత్రాలన్నీ రొమాంటిక్ చిత్రాలు తీస్తారు. మన సాయిపల్లవి ఏమో రొమాన్స్‌కి గ్లామర్ పాత్రలకి కాస్త దూరంగ ఉంటది. మరి ఇది జరిగే పనేనో కాదో తెర మీద వేచి చూడాలి మరి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044